REGD: NO. H. 18

విడిప్రతి 0-20 పై.

2-10-64 శుక్రవారం

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 40

శిల్పదర్శకుడు శ్రీ శర్మకు సింహపురి పౌరసన్మానం

నెల్లూరును మద్రాసును ముడివేసే సోమశిల ప్రాజెక్టు- నెల్లూరు సన్మానసభలో మద్రాసు మేయరు ప్రస్తావన

ఎక్కడి నెల్లూరు! ఎక్కడి బొంబాయి! ఈ రెంటినీ ముడివేశాడు ఒక కళాకారుడు! ఇటీవల బొంబాయిలో జరిగిన ఆఫ్రో ఆసియా ఫిల్ముపుత్సవాల్లో ఉత్తమ శిల్పదర్శకుడుగా ఎన్నికై బహుమానాన్ని పొందారు మన నెల్లూరీయులు శ్రీ టి. వి. యస్. శర్మగారు (తంగిరాల వెంకటసుబ్రహ్మణ్యశర్మ).

నెల్లూరుజిల్లా పొదిలి తాలూకా మూగ చింతలగ్రామంలో జన్మించి శైశవదశలోనే ఒక అగ్నిప్రమాదంలో ఎడమ చేయిని కోల్పోయి యేకహస్తంతోనే జీవిత సమరాన్ని యెదుర్కొని; సినిమా సాంకేతిక శాస్త్రంలో కూలంకష పరిచయాన్ని సాధించి, స్వీయప్రవృత్తితో వందలాది చలనచిత్రాలకు కళానుమేళనచేసి, దాదాపు ముప్పైయేళ్ళ తెలుగు సినిమారంగంలో కళాదర్శకుడుగా, చల్లపల్లి అర్టిస్టుగా అమోఘమైన ప్రజ్ఞాప్రాశవాలు ప్రదర్శించి వందలాది పౌరాణిక, చారిత్రక, సాంఘిక, జానపద చిత్రాలకు శిల్పరచనచేసి, బొంబాయి బహుమానంతో వరాకాష్ఠనందుకొన్నాడు



శ్రీ టి. వి. యస్. శర్మ

గనుక ఆయనను సన్మానించాలను కొన్నది మన మున్సిపాల్టీ.

ఇటీవల రాజమండ్రిలాంటి మున్సిపాల్టీలు కొన్ని సినిమా కళాకారులకు భారీయెత్తున సన్మానాలు చేయడం చూసి, మన నెల్లూరు మున్సిపాల్టీకి కూడా ఈ సన్మానంచేయాలనే తలంపు వచ్చింది. ఇందుకు తగినవారినే ఎన్నుకొని "నెల్లూరు మున్సిపాల్టీకి తగిన రీతిగానే" నిరాడంబరంగా సన్మానించింది - మొన్న 29 తేదీ సాయంత్రం మున్సిపల్ ఆఫీసు ఆవరణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినవేదికమీద.

కౌన్సిల్ గడువు యింక వారంరెండు రోజుల్లో అంతమవుతుండిన ఆఖరిరోజుల్లో ఈ సన్మానసభ యేర్పాటుచేయడం మరో విశేషం! మున్సిపల్ ఛెర్మెన్ శ్రీ లక్ష్మణస్వామి సన్మానపత్రాన్ని చదివి శ్రీ శర్మగారికి సాలువను బహూకరించారు. శర్మగారు యేకహస్తులు గనుక శ్రీ లక్ష్మణస్వామి పూలమాలను వేసినట్లేవేసి; వేసిన చేతులతోనే మళ్లీ తీసేసి ఒళ్లోపెట్టి పేడుకుని... వుంచారు. శ్రీ శర్మగారు తనకు జరిగిన యీ పౌర సన్మానానికి కృతజ్ఞత చెప్పుతూ ఆమలాపురందగ్గర వొక దేవాలయంలో చెక్కబడివున్న వొక చాతుర్యమైన బృహన్నల శిల్పాన్ని భూమికగాతీసుకొని నర్తనశాల చిత్రంలో బృహన్నల వేషానికి రూపకల్పన చేశాననీ, అందరి శిల్పాలంకరణకు బహుమతి రావడం, అందరి ప్రశంసలకు పాత్రుడుకావడం తన అదృష్టమనీ; తాను యెక్కడున్నా నెల్లూరును మరిచిపోలేదనీ, నెల్లూరుతో నిత్యసంబంధంవున్న మనిషిననీ చెప్పారు.

ఈ సందర్భంగానే నెల్లూరుకువిచ్చేసిన మద్రాసు మేయరు శ్రీ వి. కృష్ణమూర్తి గారికికూడా అదే వేదికమీద పౌరసన్మానంచేశారు. మున్సిపల్ వైస్‌ఛెర్మెన్ శ్రీ పి. వి. సుబ్బారెడ్డి సన్మానపత్రాన్ని చదివి బహూకరించారు. ఆసన్మానపత్రంలో సోమశిల ప్రాజెక్టుద్వారా నెల్లూరుజిల్లా దక్షిణ మెట్ట తాలుకాలకు సమృద్ధిగా నీరులభించడమేగాక, మద్రాసు నగరానికి సైతం మంచినీరు సప్లయిచేయడానికి అవకాశం వుంటుందనీ; మీరుమేయర్‌గావున్న కాలంలోనే ఈ ప్రాజెక్టుసాధనకు కృషిచేయగలరని ప్రస్తావించారు శ్రీ పి. వి. సుబ్బారెడ్డి.

మద్రాసు మేయరు శ్రీ కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ దక్షిణాపథంలో స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖమైనపాత్రనిర్వహించిన టంగుటూరు ప్రకాశం, కాశీనాధుని నాగేశ్వరరావు సేవలను సంస్మరించారు.

—కొరవ 5-వ పేజీలో

జిల్లాలో ప్రతిపక్షమేలేని పంచాయతీరాజ్యం!

రావిపాటి మహానంద కాంగ్రెస్ ప్రవేశం

జిల్లా స్వతంత్రపార్టీ ముఖ్యుడు, తర్లుపాడు పంచాయితీ సమితి అధ్యక్షుడైన శ్రీ రావిపాటి మహానంద; క్రోధి భాద్రపద శుద్ధ దశమి బుధవారమునకు సరియగు సెప్టెంబరు 30 తేదీ వుదయం ప్రమాణపత్రంపై సంతకంచేసి, క్రియాశీల సభ్యత్వాన్ని స్వీకరించుటద్వారా కాంగ్రెస్‌లో చేరారు. ఈ శుభవార్తను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా పరిషత్తు ఛేర్మెన్ అయిన శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి జిల్లా పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో ప్రకటించారు! శ్రీ ఆనం సంజీవరెడ్డి అభినందనలుతెలియజేస్తూ,మహానందరాజకీయ అనుభవాన్ని, సేవాచరిత్రను, వక్తృత్వ ప్రతిభను ప్రశంసిస్తూ మాట్లాడారు. మహానందకూడా తగురీతిన జవాబు చెప్పారు.




శ్రీ మహానంద

దశమి మంచిరోజని కాబోలు, 30 తేది మహానందతోపాటు కందుకూరు పంచాయతీ అధ్యక్షుడు, న్యాయవాది శ్రీ దివి పిచ్చయ్య చౌదరి; ఉదయగిరి తాలూకా స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ గొట్టిగుండాల నాగయ్యగారుకూడా కాంగ్రెస్‌లో చేరారు.

మహానంద కాంగ్రెస్‌లో చేరడమనేది

—కొరవ 5 వ పేజీలో



"ధర్మసంస్థాపనార్థంబు దైవశక్తి! యుగయుగంబున జన్మించుచుందునన్న యార్యసూక్తికి దార్కాణమైనయట్లు! అవతరించితె గాంధిమహాత్మ నీవు?"

(గాంధీజీ జన్మదినం నేడే)

నెల్లూరీయులకు బలరామరెడ్డి 'బొచ్చె' చేతికిస్తారా?

కాసుతిని, ఒకరికిపెట్టగల మిగులు ప్రాంతమైన నెల్లూరులోనే వ్యతిరేకత్వం కలుగును తెచ్చిపెట్టింది.

నెల్లూరు బజార్లో బియ్యంలేవు, గోధుమలులేవు, రవ్వలేదు, మైదాలేదు-ఏమీలేదు. చౌకదుకాణాలవద్ద నిద్రలేచేటప్పటికే వందలాదిమంది క్యూలలో బారులు దీరి వుంటున్నారు. అందరికీ బియ్యంఅందక తిట్టుకుంటూ పోతున్నారు. ఒక నిరుపేద వృద్ధురాలి ఈ కోపాగ్నిని శ్రీ ఆనం సంజీవరెడ్డి స్వయంగా చూడాలి. నెల్లూరులో యిలాంటిదృశ్యాన్ని యుద్ధకాలంలోనూడా చూడలేదు.

రైతులవద్ద ప్రభుత్వం అడిగిందినంతగా ధాన్యంనిల్వలులేవు. అసలే పంట తక్కువ. ధర బాగున్నందువల్ల, ప్రభుత్వ నిర్బంధ భయం వున్నందువల్ల రైతులు ధాన్యాన్ని అమ్మివేశారు. వివైనావుంటే కొద్దిమంది పెద్దరైతులవద్ద వుండవలసిందే. ఆనిల్వలు స్థానికావసరాలకు సరిపోవచ్చు. అలాంటప్పుడు యింకాకూడా ప్రభుత్వం అనంతపురం, కడప, చిత్తూరు, మద్రాసు, హైదరాబాదు వగైరా ప్రదేశాలకు ఎగుమతులు

—కొరవ 5-వ పేజీలో

ప్రతి ఆదివారం

ట్రంకురోడ్డు తిప్పరాజువారి సత్రందగ్గర వుండే మా "నిర్మల" బ్రాంచి తెరువబడును

* * * * * *

నెల్లూరు ట్రంకురోడ్డు-తిప్పరాజువారి సత్రందగ్గర (పూర్ణాకాంటీన్ ప్రక్కన) యుండే మా బ్రాంచి అంగడి ప్రతి ఆదివారం తెరవబడును. దానికిబదులుగా ప్రతిశుక్రవారం అంగడి మూయబడును. కాన మా ఖాతాదార్లు - మా అభిమానులు ఈ మార్పును గమనించ ప్రార్థన.

త్వరలో మా 5 పైసల పక్కపొడిపొట్లం వెలువడును.

నిర్మలా కాఫీవర్క్సు

(హెడ్డాఫీసు : పి. సి. పార్కుదగ్గర)

ట్రంకురోడ్డు ఫోను : 280. నెల్లూరు

బ్రాంచి : తిప్పరాజువారి సత్రంవద్ద.

GRUNDIG

ELECTRO

U. M. S. Radios

గ్రండిగ్ & ఎలక్ట్రో

రేడియోలు

మోడల్ P 15 (A. C.) రేడియో

వెల : 165/- మాత్రమే

***

శ్రీ వెంకటేశ్వర రేడియో

ఎలక్ట్రికల్స్

(ఆంధ్రాబ్యాంకు ప్రక్కన)

ట్రంకురోడ్డు — నెల్లూరు

శ్రీ రంగనాథస్వామి దేవస్థానం

ప్రకటనలో—సవరణ

నెల్లూరు శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం తాలూకు గతసంచికలోని 'సూదూరు నెమిలోని భూమి యేలం' ప్రకటనయందు, 'బహిరంగ యాలములో విక్రయించబడును' అన్నమాటలతర్వాత "యేలములో పాల్గొనువారు ముందుగా రూ. 100 లు ధరావతు చెల్లించవలెను అని చదువుకోవలెను.

—ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పార్వతీపురం డి॥ ము॥ కోర్టులో

File O. P. No. 49 of 64

(1) శ్రీ రాజారావు రంగమన్నార్ క్రిష్ణ రంగారావుబహద్దరువారు (2) శ్రీ రాణీ రావులక్ష్మీ వెంకటసుబ్బయ్యమ్మగారు (3) శ్రీ రాణీ రావులక్ష్మీ గోపాలమ్మగారు

—పిటీషనర్లు.

1-వ పిటీషనరుగారి తండ్రిగారు 2 వ పిటీషనరుగారి భర్తగారు 3-వ పిటీషనరుగారి కుమార్తులగు లేటు ఆర్. వి. కె. రంగారావు బహద్దరువారు, విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోని కరెంటు ఎకవుంటులో డిపాజిట్టు చేయించి నిలవలో వున్న రూ 2000/- లున్ను శ్రీ కోటగిరి సత్యనారాయణగారు సదరు ఆర్. వి. కె. రంగారావు బహద్దరువారి పేర 5-11-61 తేదిన రూ. 1500/- లకు వ్రాయించి యిచ్చిన ప్రోనోటు తాలూకు ఆవలుహాయిదాలున్నూ రాబట్టుకొనుటకు 1-వ పిటీషనరుగార్కి సక్సెషన్ సర్టిఫికేటును యిప్పించవలెనని దాఖలుచేసిన పిటీషనులో యెవరికి యెట్టి ఆక్షేపణలున్ననూ పైకోర్టువారి యెదుట స్వయముగాని అడ్వొకేటుగారిద్వారా గాని 19-10-64 తేది వుదయం 11 గంటలకు హాజరై తెలియజేసుకోవలెనని ఇందుమూలంగా ప్రకటన చేయుండడమైనది.

—టి. సూర్యనారాయణ, అడ్వొకేటు.

నర్సారావుపేట డి॥ ము॥ కోర్టులో

O. P. No. 8 of 1964

మక్కెళ్ళ గురవయ్య వగైరా మై. సె. తాత బండారు కోటయ్య —పిటీషనర్లు.

(1) మక్కెళ్ళ వెంకటేశు (2) మక్కెళ్ళ జగ్గయ్య —రెస్పాండెంట్లు.

ఈ నెంబరులో 1-2 రెస్పాండెంట్లుకు దావా నోటీసులు ఎన్నివిధాలయిలు చేయించినను ముట్టనందున తిరిగి దావా నోటీసు నిమిత్తం 19-10-64 తేదికి వాయిదా వేసినారుగనుక సదరువాయిదా రోజు వుదయం 10 గంటలకు హాజరయి తమకుగల ఆక్షేపణలు కోర్టువారితో మనవి చేసుకోవలెను.

—యం. అన్నయ్య, బి ఎల్ అడ్వొకేటు.

జమీన్ రైతు

శ్రీ క్రోధి భాద్రపద బహుళ ద్వాదశి

శుక్రవారం 2-10-1964

హెచ్చరిక

రాష్ట్రంలో గిత్తంగుల దోపిడీలు, పోలీసు కాల్పులు, దాడులతో ఈవారం దేశం లోని మనస్థితికి చాల గందరగోళంగా, అయోమయంగా, ఆందోళనకరంగా, విషాదంగా కనబడుతున్నది.

ధరలు పెరిగిపోతున్నాయి. కొద్దిగాకాదు, మందకొడిగాకాదు; విపరీతంగా పరుగులు దీస్తున్నాయి ధరలు. ఒక్క ఆహార పదార్థాలేకాదు, మిగిలిన జీవితావసర వస్తువుల ధరలన్నీ ఆ విధంగానే పెరిగిపోతున్నవి. ధరలు పెరిగినంతగా ఆదాయం పెరగడం లేదు. ఒక నిర్దిష్టమైన ఆర్జన గలవాడి బ్రతుకు దుర్భరంగా పరిణమిస్తున్నది. ఇటువంటి సమయంలో పేద, మధ్యతరగతి ప్రజలు అలజడి చెందడంలో, ఆవేశపరులు కావడంలో ఆశ్చర్యంలేదు. క్షుద్బాధ మనిషిని ఎంత సాహసానికైనా ఒడిగట్టిస్తుంది; ఎంత నీచానికైనా దిగజార్చుతుంది.

ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షాల ఆందోళన అగ్నికి ఆజ్యంపోసినట్లు తోడైంది. వారు చూపేదంతా ఘనస్వప్నాలే; వారు ప్రబోధించేదంతా నైరాశ్యాన్నే; పూరిపోసేదివిషాగ్ని; ప్రోత్సహించేది అరాజకాన్ని. అసంతృప్తిమీద, అమాయకత్వంమీద రాజకీయ వ్యాపారాన్ని సాగించే వీరు ఈ కొరత పరిస్థితులను ఆధారం చేసుకొని దేశానికి నిప్పుపెట్టేశారు. ఎక్కడచూసినా మంటలే, ఆకలిమంటలుకాదు, అసంతృప్తి మంటలు, అరాజకపుమంటలు! బళ్ళారిలో తిరుగుబాటు, ఒకచోట దాడి; గుంతకల్లులో దోపిడి, కాల్పులు, ముగ్గురు మరణం; మార్కాపురంలో లూటీ ప్రయత్నం, మరలా కాల్పులు, కొందరికి దెబ్బలు. ...ఈ విధంగా రాష్ట్రంలో ఇంకా కొన్ని చోట్లనేకాక, దేశమంతటా ఈ అరాజక పరిస్థితి స్వైరవిహారం చేసింది. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పినట్లు, ప్రతిపక్షాలవారి ప్రకటనలతో, ఆందోళనలతో లేనికొరతయేర్పడి, దొంగ నిల్వలకుదారితీసి, ధరలనుపెంచి, విషమ పరిస్థితులకు దోహదమేర్పడిందేమోననిపిస్తున్నది.

ధరల పెరుగుదలతో సామాన్యప్రజలనుభవిస్తున్న బాధలమధూరి హృదయం ప్రతిబింబనివారు; వారిపట్ల సానుభూతి చూపనివారు వుండరు—రాజకీయ కారణాలతో వారిపట్ల మొసలికన్నీరుకార్చుతూ, పరిస్థితులను మరింత విషమింపజేసే పన్నులకు గతంగేవారికితప్ప! పరిస్థితి గడ్డుగానేవున్నది. వర్తకులు కొరత అవకాశాన్నిచూచుకొని దోపిడీకి ప్రయత్నం చేస్తున్నారు, వస్తువులను దాచివేస్తున్నారు, ధరలనుపెంచి వేస్తున్నారు. ప్రభుత్వం దీనిని గమనించింది. కార్యరంగంలోకి దిగింది. దొంగ నిల్వలను బయటికి తీస్తున్నది. దోషులను శిక్షిస్తున్నది. కొరతనుతీర్చి, ధరలను పెరగకుండాచేసి పరిస్థితులను మామూలుకు తెచ్చుటకు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నది. ఈ కృషి ఇంకా ఎక్కువగా, మరింత ఎక్కువగా, మరింత కఠినంగా సాగవలసివుంది. ఈసమయంలో బాధ్యతగల రాజకీయ పాదులు చేయవలసింది ప్రజలను రెచ్చగొట్టడంకాదు, వారిని అరాచకచర్యలకు పురికొల్పడంకాదు; ప్రభుత్వకృషికి బలాన్ని చేకూర్చడం, వేయిజారిపోతున్న పరిస్థితులను అదుపులో పెట్టుటకు సహాయపడడం. దేశదౌర్భాగ్యమో, ప్రజల దురదృష్టమో కాని మనకు అలాంటి రాజకీయ ప్రతిపక్షాలులేవు! లేకుంటే, నాలుగుమాసాలక్రితం అసాధారణ పరిస్థితుల్లో అధికారానికివచ్చి, వాస్తవిక దృక్పథంతో అన్నిరంగాలలో అభినందనీయమైనవైఖరి నవలంబిస్తూ, సత్ఫలితాలకై గడంగుతున్న శ్రీ లాల్ బహదూర్ ప్రభుత్వానికి కొంతవ్యవధైనా యివ్వకుండా, ఈవిధంగా అడుగడుగున ప్రతిబంధకాలు కల్పిస్తారా? అమాయక ప్రజలను సంఘవిద్రోహ కార్యాలకు పురికొల్పుతారా?

ఏమైనా దేశంలో పరిస్థితి బాగులేదు. ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ, కాలయాపనచేస్తే లాభంలేదు. వెంటనే అత్యవసరపరిస్థితిగా అన్నివస్తువుల ధరలు తగ్గేట్లు చర్యలు తీసుకోవాలె. ప్రభుత్వ వుత్తరువులు కఠినంగా అమలు జరపని వారిపట్ల, వాటిని ధిక్కరించినవారిపట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలె. వర్తకులు, తదితర వ్యాపారవర్గాలు రోజులు మారాయని గమనించాలె. అధికలాభాలకు, దురాశకుపోతే, దోపిడీకి దారితీసినట్లవుతుందనే విషయాన్ని గ్రహించాలె; కాలజ్ఞానంతో, దూరదృష్టితో ప్రవర్తించాలె. గతవారంలో దేశమంతటా జరిగిన సంఘటనలు ప్రమాదాన్ని సూచించే ఒక హెచ్చరికగా ప్రతిఒక్కరూ స్వీకరించాలె! లేకుంటే దేశానికి అనర్థం తప్పదు.

రాజకీయపార్టీల దుర్బోధనలకు పోనపోయి చట్టవిరుద్ధ అరాచక చర్యలకు దిగి, ఈ క్లిష్టసమయంలో దేశానికి అపకారం చేయవద్దని కార్మికవర్గాలు తదితర పేద మధ్యతరగతి ప్రజలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

గోపాలరెడ్డిగారిని కేంద్రం మరువలేదు

కెయిరో అలీనరాజ్యాల సభ: మనం అనుసరించదగిన వైఖరి

కెయిరో (ఈజిప్టు)లో అలీనరాజ్యాల సభకు మనవారు పయనమవుతున్నారు. ఇందులో మన గోపాలరెడ్డి వుండడం ప్రశస్తం. ఆయనను కేంద్రం పూర్తిగా మరువలేదన్నమాట! కేంద్రంలో కొత్త న్యాయకవచమ్మ మిగిలివున్నదనే మనం భావించవలెను. అతే, వేరవాలేదు.

కెయిరో సభలో మనవారు మనకూ ఇతరులకూగల భేదాలను తేల్చారు. అది కేవలం పాకిస్థానం.

అలీనం గుణకారమై పర్యవసానం కాలేకుంది. ఇది దక్కని పరిణామం.

ఇందుకు మనం ఎర్రబైనాను అలీనం దించవలెను!

రష్యా-అమెరికా లివ్వరు ఎర్రబైనాను విరోధించదానికి వీలవైనందున ఏ రాజ్యమైనాసరే రష్యా-అమెరికాలలో చేసితో పొత్తుకుదుర్చుకున్నా అక్కరలేదు. ఉభయులతో కుదుర్చుకుంటే మరీమంచిది.

అలీన రాజ్యాలలో ఉత్తమమైనది యుగోస్లావియా. రెండవశ్రేణిలో మన మున్నాము. మూడవశ్రేణిలో ఈజిప్టు వున్నది. అమెరికన్లు, బ్రిటిష్‌వారు సాయం నిరాకరిస్తే ఈజిప్టు రష్యావద్ద సాయం పొందినది. అస్వాన్‌డాం నిర్మాణమైనది. దాని కట్టడంలో ఒక పొరబాటు జరిగిందట. ప్రవాహంలోవచ్చే బండు మట్టి పొలాలకు లభ్యంకావడంలేదు. అతే, ఇది రష్యన్లతప్పుకాదు. అమెరికన్లు సైతం ఇంతే చేసేవారు. బ్రహ్మాండమైన డాం కట్టిందు మనే వీరోత్సాహంలో, ఈజిప్టువారు విదేశీ



ఇంజనీర్లకు సరియైన సలహాలు ఇచ్చి వుండరు. అందువలన ఈ పొరబాటు జరిగివుంటుంది.

వెనక, భిలాయ్ హయాంలో అమెరికన్ ఇంజనీర్లు రష్యాకువచ్చి ఎంతో చక్కగా

లోకవృత్తం

'లోకసంచారి'

తమ పనులను పూర్తిచేసి వెళ్ళినారు. పని వారలంటే సరిపోదు, వారిచేత పనిచేయించుకునే శక్తి కావలెను.

వ్యక్తులకు, వ్యక్తిసమూహాలకు శక్తిమీద కాంక్ష సహజం. ఆ కాంక్ష తీరగానే ఆ శక్తిని వినియోగ పరుచుకునే బుద్ధిబలం అవసరం.

అవట్లా వుండండి.

అలీనంలోకి వెళదాంమళ్ళీ. ఈ అలీన రాజ్యాలనేవి ఆఫ్రోనియా బృందంలోని రాజ్యాలకంటే ఎక్కువ ప్రభావంతో కృషి చేయగలవు. అతే, ఏ యింతగాగాడుగు వక్షపాతత్వం ఇందుకు పనికిరాదు.

సమయం వచ్చినపుడు, ఎంతటి పెద్దలనైనా, న్యాయంకోసం, ధర్మంకోసం ఎదిరించేశక్తి కావలెను.

ఆ శక్తివలననే బరానలో రష్యా ప్రతిపాదిత త్రయోకా ప్రయోగాన్ని (మూడు రకాల యూరోప్‌రాజ్యాల ప్రతినిధులతో కూడిన పరిపాలన) నెహ్రూ దైర్యంగా ఎదిరించి కృతకృత్యులయ్యాను. త్రయోకా వద్దు, ఆఫ్రోనియా రాజ్యాలకు ప్రాముఖ్యం, సంఖ్యాబలం (సంతాలనంలో) బరానలో ఎక్కువ కావలెనని ఆయన సూచించెను.

బరానలో నెహ్రూ ఇంకొకబోధ చేసెను. అది తర్వాగతుని తత్వబోధ. అలీన రాజ్యాలు అపోరవే ప్రచారంచేసి, అందరిచేతా, ముఖ్యంగా అగ్రరాజ్యాలచేత ఒప్పించవలెను. అదేమిటంటే: అవజయమనేదికల్ల.

—కొరవ 8 వ పేజీలో

రామలింగయ్యనురక్షించలేని ప్రభుత్వంలో ఇకరక్ష ఎవ్వరికి?

వారం...వారం...

దేశద్రిమ్మరి

మనదేశంలోని పరిస్థితి అతి విచిత్రమైపోయింది. ఉదా:- ఈ రెండు దృశ్యాలను తిలకించండి—ఒకటి, కొవ్వాల్ హత్య; రెండవది, హంటుంసింగ్ చర్య. మొదటిది మన వికారస్వభావాన్ని, రెండవది మన నైతికస్థాయిని వేనోళ్ళ చాటగలవు.

హత్య విషయంలో పుట్టినపు కార్తవింటూవుంటే, అప్రయత్నంగా వెల్వడే జనవాక్యం కర్ణాకర్ణిగా వస్తూవుంటే, ఒళ్ళు కంపరమెత్తుంది. ఇదేనా మనదేశం?

హంటుంసింగ్ గాంభీర్యాన్ని వీక్షించి, సగర్వంగా ఇదే మనదేశం అని చెప్పగల మనిపిస్తుంది.

కాని, శోచనీయమైన విషయమేమిటంటే, మొదటిరకం దేశంలో హెచ్చు; రెండవరకం చాలతగ్గు.

ఈ మొగ్గను అటునుంచి ఇటుతిప్పే దెట్లా?

దేశాన్ని వేధించే నైతికప్రతిష్ఠంభన యిదే.

దేశాన్ని పాలించే కాంగ్రెస్ మహాసంస్థను వేధించే బాధయిదే.

కామరాజవశకంలో కామరాజే ఘగిలిపోవడానికి యిదేగదా హేతువు?

* * *

కామరాజీయమైన ఒక్క చివరకు బందీ అయినాడు. అఖిల్లా అదృష్టవంతుడు—ఇంతవరకు. బహుశా ఇది ఆయన కూ హెచ్చరికయే కావాలి!

ఇటీవల ఈ ఇద్దరు కలసినారని వదంతి రేగింది. నిజం నిలకడమీదగాని తెలియదు.

ఏదిఏమైనా, పాటిల్ హయాంలో మన ఆధీనంలోని కాశ్మీరాన్ని సంపూర్ణంగా భారతరాజ్యంలో అంతర్భాగంచేసి, దానిని ప్రక్కనున్న హిమాచలప్రదేశ్—మరికొన్ని ప్రాంతాలలో కలిపి, ఒకపుష్టి గల రాష్ట్రంగాచేయడం కర్తవ్యం. శిరసా క్షేమం.

ఒక్క నిర్బంధాన్ని కొందరు ఆక్షేపించారు, కొందరు హర్షించారు. ఇది సహజమే, లోకంలో.

ఒక్క జీవితపు గుణపాఠం మాత్రం స్పష్టం. అధికారాంతమునందు చూడవలె ఆయయ్య సౌభాగ్యముల్!

* * *

తనంతట తాను కామరాజీయమైపోయిన సంజీవరెడ్డికి తిప్పలువచ్చినవి. తనపార్టీ వలనరాలేదు. ఇతరపక్షాలవలన ఒత్తిడికలిగింది. ఐతే ఆపక్షాల ఆరోపణలో—కాంగ్రెస్‌పార్టీలోని అనేకమంది అ. భా. కాంగ్రెస్‌కమిటీ గత సమావేశంలో ఇదే న్యాయమని అడిగినట్లు—తెలియజేశారు.

ఇందులో ఒక ధర్మ సూక్ష్మమున్నది. ఒకతప్పుకు శిక్షఎంత? అని విచారించవలెనా లేక ఈదెబ్బ — మార్కెలా వంటివారివలె బహులేకుండా పోవలసినంతటి అపరాధం జరిగిందా?

దీని నిర్ణేత యెవరు? కైరోన్‌విషయంలో కే. వే. నెహ్రూ చేసింది ఒప్పా, తప్పాలని తేల్చగలవారెవరు?

పోలిస్తే (పోల్చడం తప్పనుకోండి—ఐనా, వాదంకోసం) సంజీవరెడ్డి 'తప్పు' లేకఅయునపై ఆరోపణ గోరంత; కైరోన్‌పై కొండంత. ఐనప్పటికి దాస్ కమీషను విచారణ పూర్తిఅయినతర్వాతనే కైరోన్ రాజీనామా చేయబడినాడు.

అటువంటప్పుడు శాస్త్రి (మనహాస్యక్తి) సంజీవరెడ్డి విషయంలో చొరవతో వ్యవహరించినందుకు శ్లాఘనీయుడా?

* * *

రామలింగయ్యను రక్షించలేని ప్రభుత్వంలో ఇక రక్ష ఎవ్వరికి?

పోలీసులు అయనను కాపాడలేదట! వల్ జైలులో (సెంట్రల్ జైలునుకాదు)

—కొరవ 8-వ పేజీలో

—కొరవ 8 వ పేజీలో

పలుకులు

* ఐదునెలలుగాజీతాలురానిచేజర్లటీచర్లు
* మార్చినెలలో మాకేరుకు శంకుస్థాపన
* కనిగిరి తా॥లో శిస్తువసూళ్లు ఆపాలె
* మల్లాంపైస్కూల్లోక్లాసుకొకవ్రాతపత్రిక
* నావూరు అభ్యుదయ సాహిత్యసమితి
* జిల్లానాయకులసంచారాలు-సన్నాహాలు

చేజర్ల టీచర్లకు ఐదునుండి జీతాలులేవు!

చేజర్లసమితి పొదలకూరులో వినపై నది. చేజర్లసమితివుండగనే ఐదునెల జీతాలకు చెక్కులయిచ్చి తిరుగా వాపస్ తీసుకున్నారు. అనాటినుండి – ఐదు మాసాలుగడచినా – మా మొర ఆలకించే వారులేరు; మా దైన్యస్థితిని తిలకించేవారు లేరు. ఉపాధ్యాయులు పరపతివున్నవ్యక్తి నిత్య వస్తువులతో అల్లాడుతున్నాడు. ఈ విషయంలో కలెక్టరుగారైనా ప్రత్యేకశ్రద్ధ వహించి, మాకు వెంటనే జీతాలయిప్పించ వలసిందిగా ప్రార్థిస్తున్నాము.

—ఒక ఉపాధ్యాయుడు

ఐదుమాసాలనుండి ఉపాధ్యాయులకు జీతాలివ్వకుండడం ఘోరమైన విషయం. ఎప్పటికీతం అప్పుడువచ్చినా పూటగడవని రోజులివి. అలాంటప్పుడు ఇంతకాలం తన కడుపుమాడ్చుకుంటూ, తన పెళ్ళాం పిల్లలను పస్తుపెడుతూ, ఉపాధ్యాయుణ్ణి పని చేయమంటే అతనేమి చేయగలుగుతాడు? అది మానవత్వమెట్లాఅవుతుంది? సన్మానాలు, విందులతో కాలక్షేపంచేస్తున్న నాయకులు, విరి ప్రచ్ఛాధనుగమనించి, సహాయపడవలసిందిగా కోరుతున్నాము.

గార్లపేట మహానభ

మాకేరుప్రాజెక్టు మహానభ గత 22 వ తేది గార్లపేట (పొదిలితాలూకా)లో జరిగింది. శ్రీ అనం సంజీవరెడ్డిగారి బృందం బృందం వచ్చి పాల్గొన్నది. వరకు శ్రీ సంజీవరెడ్డిగారే అధ్యక్షత వహించారు. హెడ్మాస్టరు శ్రీ కె. వి. రామశర్మ సన్మాన పత్రం సమర్పించారు. మాకేరుప్రాజెక్టు, కనిగిరికి రోడ్డు, రూరల్ డిస్పెన్సరి, మాధ్యమికపాఠశాల కోర్కెలతో శ్రీ పైడి సుబ్రహ్మణ్యం ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు.

పొదిలి సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. రామిరెడ్డి మాట్లాడుతూ, గ్రామస్తులు ఇదే వుత్సాహంతో పనిచేసినయెడల వచ్చే మార్చినాటికి మాకేరుప్రాజెక్టుకు ఊనాయకుంచేతనే శంకుస్థాపన జరిపించగలనన్నారు. వాగ్దానంచేసిన విరాళం యివ్వని కారణంగా మంజూరైన మాధ్యమికపాఠశాల రద్దుఅయిందని, ఇప్పటైనా 5 వేలు చెల్లిస్తే పాఠశాలను పొందవచ్చునన్నారు. కనిగిరి సమితిఅధ్యక్షుడు శ్రీ వర్నా వెంకయ్యనాయుడు ప్రవంగిస్తూ, మాకేరు ప్రాజెక్టు తనసమితిలోని కొన్నిగ్రామాలకు కూడా వుపయోగకరమనిచెప్పారు.

శ్రీ వల్లవరెడ్డి చంద్రశేఖరరెడ్డి వుపన్యసిస్తూ, గ్రామస్తులకోర్కెలను అలస్యంగానైనా నెరవేర్చగలనన్నారు. శ్రీ అనం సంజీవరెడ్డి ముచ్చటిస్తూ ప్రజలు పట్టుదలతో కృషిచేస్తే ఇనవెస్టిగేషన్‌కూడా పూర్తిఅయివున్న మాకేరుప్రాజెక్టుకు మంత్రి శ్రీ వి. సి. చేత మార్చిలో వునాదిరాయి వేయించగలనని వాగ్దానంచేసారు. శ్రీ మతుకుమల్లి కృష్ణమూర్తి నాయకులకు ధన్యవాదములుచెప్పారు. —మా. క. వి.

శిస్తువసూలు ఆపాలి: కనిగిరి తంటి

కనిగిరితాలూకాలో అతివృష్టివల్ల నష్టపంట పూర్తిగాచెల్లదన్నదనీ; రైతులవద్ద డబ్బులేదనీ; కావున శిస్తువసూళ్లు ఆపి, రైతాంగానికి సహాయపడవలసిందిగా కోరుతూ సమితిఅధ్యక్షుడు వర్నా వెంకయ్యనాయుడు, కనిగిరి పంచాయతీ అధ్యక్షుడు వి. వి. కొండయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వై. సంగయ్య, రాష్ట్రకాంగ్రెస్ సభ్యుడు వి. రామసుబ్బారెడ్డి ప్రభృతులు ప్రభుత్వానికి తెలిగ్రాంయిచ్చారు.

—మా. క. వి.

—కొరవ 7-వ పేజీలో

కూనిరాగాలు *

★★★ 'లోకలిస్టు'

★ జి. సి. కొండయ్యగారి 'టిబెట్ విషాద గాథ'

★★ జిల్లాపరిషత్ విద్యాసర్వస్వం–సావసీర్

దాలరోజుల క్రితం నాటిమాట. ఒక సాహసిప్రియుడు కాలియింట్లో కూర్చొవున్నాను. వారి పేపిల్‌మైన వొక పుస్తకం చూశాము. "Seven years in Tibet" (టిబెట్‌లో యేడు సంవత్సరాలు) అని ఆ పుస్తకంపేరు. చైనా కమ్యూనిస్టులు టిబెట్‌లోకి ఆక్రమంగా ప్రవేశించిన రోజుల్లోనూ, అంతకుముందున్నూ, టిబెట్‌లో వుండిన వొక ఆస్ట్రియన్ రచయిత శ్రీ హెన్రిచ్ (Heinrich) అనే ఆయన వ్రాసిన పుస్తకం అది. పేజీలు అట్టా తిరగేస్తూ అక్కడక్కడా చదివేసుకుంటూ వెళ్లాను. నాకెక్కడలేని ఆశ్చర్యమూ, కాదా కల్గాయి. మన ఇరుగు పొరుగు దేశమా, మన సరిహద్దుల్లో, పొలిమేరల్లో మహా కీలకమైన ప్రాంతమూ అయిన టిబెట్‌లో; ఇనం ప్రతిక్షణక్షణంలోనే యిన్ని పరిణామాలు, ఘోరమైన పరిణామాలు జరిగిపోతూవుంటే యీ విషయాలు మనకు తెలియజేసే గ్రంథాలు అంతగా వెలువడడంలేదే అని అనుకున్నాను.

కాని, యిన్నికోజులతర్వాత ఎక్కడో దక్షిణాది ప్రాంతంలో దిక్కులేని మన తెలుగుభాషలో "చైనా కబంధహస్తాలలో ప్రమగ్గమవుతున్న టిబెట్ విషాదగాథ" అనే పేరుతో శ్రీ జి. సి. కొండయ్య వ్రాసిన పుస్తకంచూసి నేనెంతో సంతృప్తిపడ్డాను.

మనపురింది బాహ్యదేశస్థులకు తెల్సినంతకూడా మనకు తెలియని యీ రోజుల్లో; మనపురింది బాహ్యదేశస్థులకు తెల్సినంతగా బాహ్యదేశస్థులకు మనపురింది మనకు తెలియని యీ రోజుల్లో; మన యిరుగు పొరుగు దేశంలోజరిగిన, జరుగుతున్న, జరిగిపోతున్న సంగతులను, సంఘటనలను సమగ్రంగా కాకపోయినా, సంక్షిప్తంగానైనా; విచారప్రదమైన వైఫల్యాలంతోగాక పోయినా, వుత్తేజకరమైన వివరాలతోనైనా శ్రీ జి. సి. కొండయ్యవ్రాసిన ఈ పుస్తకం చదివి మింతో సంతృప్తిపడ్డాను.

—కొరవ 8-వ పేజీలో

సమితుల స్థాయిసంఘాలు

గూడూరు సమితి

1వ సంఘం: సి. వి. కృష్ణయ్య (నెల్లూరు), కె. శ్రీనివాసులరెడ్డి (ఉప్పలపర్రి), వి. వేణుగోపాలరెడ్డి, (అన్నమేడు), తిరుమాల కాటంకృష్ణారెడ్డి (పంట్లూరు), తనమాల వెంకటసుబ్బారెడ్డి (గొబ్బిళ్లాలు), బద్వేల్ పేరా రెడ్డి (అయ్యవారిపాళెం).

2వ సంఘం: ఎం. వెంకటరెడ్డి (తుమ్మూరు), ఎం. చిన్నస్వామిరెడ్డి (పిళకసిరి), పి. లక్ష్మినరసారెడ్డి (ఓబిలి), కె. ఎర్రవరాజు (ఓబిలి రాజుపాళెం), కె. అల్లెయ్య (నాయుడుపేట), కలగట్ల రఘురామయ్య (కందలి).

3వ సంఘం: ఎం. వుల్లమరాజు (పాలిదర్శి), వి. శేషారెడ్డి (మొలకలపూడి), సి. రామకామవరెడ్డి (దొన్నూరు), వాకాటి సుందరరామారెడ్డి (కొండాగుంట), ఎస్. వేమయ్య (వెలిదర్శి), శ్రీమతి పి. శంకరమ్మ (కాంభ్ర).

4వ సంఘం: ఇయం వెంకురంగమ్మ (గూడూరు రూరల్), పి. పుణ్యావతమ్మ (నాయుడుపేట), వెల్లా వెంకమ్మ (దిల్లకూరు), ఎస్. బుజ్జమ్మ (కోగిలి), మర్రి వీరాస్వామి (నాయుడుపేట), మోపాటి పట్టాభిరెడ్డి (వెలిదర్శి).

5వ స్థాయి సంఘం: ఎస్. యానాదయ్య (కందలి), ఎ. వీరయ్య (చిన్నమాల), బత్తి వెంకటేశయ్య (అన్నమేడు), ఈగా పుల్లయ్య (వెంటోడు), పి. రామయ్య (పుదూరు), బత్తలపల్లి సుబ్బయ్య (మేకవారు).

6వ స్థాయి సంఘం: పి. సుబ్బానాయుడు (మిట్టాత్మకూరు), పి. కాలకృష్ణారెడ్డి (గొబ్బిళ్లాలు), ఎస్. రామిరెడ్డి (ఎల్లారు), కె. వురుబోత్తమరాజు (ఓడూరు), పుగ్గుమాడి సుందరరామారెడ్డి (దొన్నూరు), ఉచ్చూరు వెంకురెడ్డి (మనమాల).

7వ సంఘం: వి. వెంకటసుబ్బారెడ్డి (పెద్దపరియ), వి. రామచంద్రారెడ్డి (దిల్లకూరు), సి. సి. ఆర్. గోపాలరెడ్డి (దిలమత్తూరు), కె. పెంచలురెడ్డి (తిప్పవరప్పాడు), ఇక్కం రెడ్డి జయరామరెడ్డి (ఓడూరు), యస్. కాలకృష్ణారెడ్డి (గన్నంగిదిబ్బ).

ఒక్కొస్థాయి సంఘంలో ప్రతివర్గం వారికి ఒక్కొస్థానం యివ్వబడింది.

—కొరవ 8-వ పేజీలో

ఎన్నడూ పోల్చవద్దు...



దానివలన - నిరాశకీ, నిస్పృహకీ అవకాశం ఏర్పడుతుంది! ఆ విధముగానే మెట్రిక్ తూనికలను. కొలమానాలను పాతవియైన సేరు, వీశ మొదలైన వాటితో పోల్చినా అంతే అవుతుంది. దానివలన మీ కాలం వృథాకావడమే కాకుండా మీరు నష్టపోవడంకూడా జరుగవచ్చును.

శ్రీఘ్రతముగాను, న్యాయముగాను క్రయ విక్రయాలు జరుగడానికి

మెట్రిక్ మానాలను ఉపయోగించండి

D A 63/262

పెనుకొండ డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. S. No. 59 of 1961. E. P. No. 442 of 1963.

చింతా రంగయ్య—వాది. వి. రంగయ్య—ప్రతివాది.

పై నంబరులో ప్రతివాది షెడ్యూలు దాఖలా జమీనులను ప్రైకోర్టువారు 27-10-64 వేది కోర్టువద్ద వేలము వేయుదురు. కొనువారు కొనవచ్చును.

షెడ్యూలు:- అనంతపురం రి. డి. హిందూపురం సబ్ రి. డి. కు బేరిన కొట్నూరు గ్రామము పొలములోగల జమీనుల వివరము:-

లాట్లు	కాలు	స. నె. పె.	యం. ట్లు.	తరం
(1)	సర్కారుబుస్కీ	172–3 పైకి	1—33	0–12–0

[తూ] నడిపన్న జమీను, చిక్కిరెడ్డి కుమార్తె నరసింహారెడ్డి జమీను [ప] యిదే నెంబరు పైకి చిన్ననుబ్బయ్య జమీను, [ఉ] నడిపన్న గారి చెంచయ్య జమీను [ద] బాలిరెడ్డిపల్లి చిన్నవుగప్ప జమీను, నారాయణప్పజమీను.

(2)	డిటో	172–3 పైకి	0—33	0–4–0

[తూ] యిదే నెంబరు పైకి పెద్దనుబ్బయ్య జమీను [ప] రోడ్డు-పినాకినీనది [ఉ] యిదే నంబరు పైకి పెద్దనుబ్బయ్య, చిన్ననుబ్బయ్య, రంగయ్యగార ల బాయింటు జమీను [ద] యిదే నెంబరు పైకి చిన్ననుబ్బయ్య జమీను.

(3)	డిటో	172–3 పైకి	1—25	0–12–0

[తూ] యిదే నెంబరు పైకి పెద్దనుబ్బయ్యజమీను [ప] రోడ్డు-పినాకినీనది [ఉ] నడిపన్నగారి చెంచయ్య జమీను [ద] యిదే నెంబరు పైకి రంగయ్య జమీను. ఈ మధ్యగల జమీనులోను యిందులోగల చూపబ్రు వృక్షములలోను 1/3 భాగం సంస్పష్టం హక్కు.

(4)	డిటో	168–1 పైకి	1—38	1– 2–0

[తూ] 168–2 పైకి రంగయ్య జమీను [ప] చెర్వుకాల్వ [ద] యిదే నెంబరు పైకి చిన్ననుబ్బయ్య జమీను [ఉ] చెర్వుకాల్వ - గుండన్నవేల.

(5)	డిటో	168–2 పైకి	0—27	2– 2–0

[తూ] పిరాజాసాబ్ జమీను [ప] S. No. 168–1 పైకి రంగయ్యజమీను [ఉ] గుండన్నవేల - చెర్వుకాల్వ [ద] ఇదేనెంబరు పైకి చిన్ననుబ్బయ్యజమీను.

(6)	సర్కారుతరి	162–7 పైకి	0—16	1– 0–0

[తూ] S. No. 162–3 పైకి రంగయ్యజమీను [ప] చెర్వుకాలువ [ఉ] ఆపాటి జమీను [ద] యిదే నెంబరు పైకి చిన్ననుబ్బయ్యజమీను.

(7)	సర్కారుబుస్కీ	176–1 పైకి	0—42	0–11–0

[తూ] చెర్వుకాల్వ [ప] బాలిరెడ్డిపల్లి గిరమ్మ జమీను [ఉ] గౌరమ్మగారి పెద్దపయ్య జమీను [ద] యిదే నెంబరు పైకి చిన్ననుబ్బయ్య జమీను.

(8)	డిటో	172–3 లో గల గరండాబావిలోను, బారిలోను, కాలువలోను సహా 1/3 భాగం సంస్పష్టం హక్కు.		

స. నెం. 147–5 లో గల గరండాబావిలోను, బారిలోను, కాలువలోను 1/3 భాగం సంస్పష్టం హక్కు.

(9)	డిటో	176–1 లో గల గరండాబావిలోను, బారిలోను, కాలువలోను 1/6 భాగం సంస్పష్టం హక్కు.		
(10)	డిటో	162–7 లో గల గరండాబావిలోను, బారిలోను, కాల్వలోను 1/3 భాగంలో 1/3 భాగం సంస్పష్టం హక్కు అనగా 1/9 భాగం.		

షరా- వ్యతివాది 9–1–58 వేది శ్రీరంగపురం విసవసంఘమునకు నెలకు 100-కి రూ. 0–62 పైసలు వడ్డితో రు. 1800/- లంకు 1, 4, 5, 6, 7, 8, 9, 10 లాట్లును అయకమందినాడు. అయకంబాకీకు లోబడి యేమి కావలెను.

—యం. నాగేంద్రయ్య - వాదిఅడ్వకేటు.

నెల్లూరు వుచ్చులు

విమర్శకుడు

డాక్టరు గోపాలరెడ్డి

రామరాజ్యపథక రూప శేతుగ్రహగ్రస్త మైన శ్రీ కొవ్వూరి గోపాలరెడ్డిగారి రాజకీయజీవిత దండ్రవిలంబం, మబ్బులను విప్పుకొని, చీకటి తెరలను తొలగించుకొని, తిరిగి రాజకీయాకాశంలో పునర్దర్శనమియ్యడం సంతోషదాయకం. శ్రీ గోపాలరెడ్డికి రాజకీయ పునరుజ్జీవనంప్రసాదించిన ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ చిక్కిలి అభినందనీయుడు.

హైదరాబాద్‌లో జరుగు అఖిలరాజ్యాలసభా కార్యక్రమ ప్రతినిధివర్గంలో ఒక అనధికార సభ్యుడుగా శ్రీ లాల్ బహదూర్ శ్రీ గోపాలరెడ్డిని తనవెంట తీసుకపోతున్నారు. గోపాలరెడ్డిగారు నిర్వహించిన అధికారపదవులతో పోల్చితే యిది పెద్దది కాకపోవచ్చు; కాని ఒక విశేషప్రాముఖ్యముగల అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనే అవకాశం కలుగడం మంత్రిత్వం కంటే యిక్కువైనవిషయం. ఇది వారి పుష్కలవివిధత్వానికి సోపానంగా వుండగలదని మా అభిప్రాయం.

శ్రీ గోపాలరెడ్డి విదేశపర్యటనానుభవం విశేషంగా లేనివారు. మద్రాసు అర్థికమంత్రిగా ఒకసారి బర్మాకుపోయారు. కేంద్ర మంత్రిగా రాష్ట్రపతితోటి అఫ్ఘనిస్థాన వగైరా దేశాలను వందశ్శింధారు అంతే. ఇదివారి మూడవ విదేశీయాత్ర.

శ్రీ గోపాలరెడ్డిని విదేశ వ్యవహారాలలోకి ప్రవేశ పెట్టడంలో ప్రధాని వుద్దేశ్యమేమిటో తెలియదు. వారికి కొంతకాలం తర్వాతైనా రాయబారి పదవికి నియుక్తులయ్యే అవకాశముంటుందో? పత్రికా ప్రకటనలకు దూరంగా, వివాదాలకు దూరంగా వుండి, రహస్యాలను బయటికి పొక్కనివ్వని నిండు స్వభావంకల శ్రీ గోపాలరెడ్డిగారు దీనికి అన్నివిధాల అర్హులుగానే వుంటారు.

పదవి వీడైనా, శ్రీ గోపాలరెడ్డివట్టి నడ్భావము, అభిమానము కల శ్రీ లాల్ బహదూర్ ఇక వారిని తెరవెనుక చీకటిలో వుండరని మా నమ్మకం.

చిత్రకళా బ్రహ్మ

అంతర్జాతీయ ఖ్యాతిని పొందిన చిత్రకళాదర్శకుడు శ్రీ బి. వి. యస్. శర్మను స్వస్థానమైన నెల్లూరు పురపాలక సంఘం సన్మానించి కరికార్తమైంది. శ్రీ లక్ష్మణ గుప్తగారి హయాంలో వుండవని వీడైనా జరిగిందంటే ఇదొక్కటేమోవని మా అభిప్రాయం. ఒక్కచేతితో ముప్పయి వాలుగేంద్రపాటు దావాపు రెండువందల చిత్రాలకు కళాదర్శకత్వము, పట్టినిటి నిర్వహించిన కళాతపస్వి, కవ్వకవి శ్రీ శర్మ. అలాంటి తపస్వీర్వాదిని సన్మానించుకొని సింహపురి మురిసిపోయిందంటే సహజమే.

ఈ సన్మానానికిగా నెల్లూరు విచ్చేసిన శర్మ మూడు దశాబ్దాలుగా అవ్యమిత్రమైన 'జమీన్ రైతు'ను వలుకరించారు. వారితోటి ప్రఖ్యాత ఫిలింజర్నలిస్టు శ్రీ ఇంటూరు వెంకటేశ్వరరావుగారుకూడా విచ్చేశారు. వీసిరనం, దామంతిమాలతో శ్రీ శర్మను 'జమీన్ రైతు' అభినందించింది.

నరసింహంగారి విందు

మునిసిపల్ కౌన్సిల్ పదవికాలం పూర్తి అయివిరమిస్తున్నసందర్భంలో, మున్సిపల్ కౌన్సిలరు – రేడియో, విద్యుత్ పరికరాల వ్యాపారి, బద్ధరుద్రాక్షధారియైన శ్రీ వత్తి నరసింహం తన సహచరకౌన్సిలర్లకు 30 శేది రాత్రి తనఇంట విందుజేసి వీడ్కొలిచ్చారు.

నరసింహంగారి మర్యాద తియ్యగా; కూరలు పుల్లగా; కౌన్సిలర్ల గలబాకారంగా; డాక్టరు రామచంద్రారెడ్డిగారి చతురోక్తి సంభాషణలు కాలక్షేపంగా వుండినవి. మున్సిపల్ కౌన్సిలర్లగలబా ఒక్క కౌన్సిల్ హాలులో నే ననుకున్నాను; కాని వీరు ఎక్కడాచేరినా కౌన్సిల్ సమావేశంగానే వుండేటట్లున్నది!

ఛేర్మన్ లక్ష్మణగుప్త, వైస్‌ఛేర్మన్ పి. వి. సుబ్బారెడ్డి, కమిషనర్ శ్రీ నరసింహస్వామిగారలను శ్రీ నరసింహం పూలమాలలతో సత్కరించారు.

దర్శి తాలూకా హత్య

దర్శితాలూకా ఇండ్లచెరువు వెంకటావురంలో కానుల వారాయణ అను 40 పిండ్ల వైశ్యుడ్ని గత 25 శేది దంపి బావిలో వేయగా, 27 శేది కనుగొన బడిందట. ఈ సందర్భంలో తల్లం శేషయ్య అను వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

రైలుక్రింద చావు

27 శేది హౌరా ఎక్సు ట్రైన్ లో ప్రయాణం జేస్తుండిన ఒక యువకుడు నాయుడుపేట సమీపం నెలబల్లి స్టేషన్ పద్ద క్రిందపడి మర్మరణం పాలయ్యాడట. అతనివద్ద వుండిన కాగితాలనుబట్టి అతని పేరు బి. ఎం. కృష్ణమూర్తిఅని, స్వస్థానం వెంగుతూరని, కాఫీగింజలు వేలంకుకాబోలు విజయవాడకు పోతుండినాడని తెలిసిందట. అతనివద్ద రూ 754.38 ల రొక్కం; రూ 48,000 లకు పైగాబ్యాంకి చెక్కు వగైరాలుకూడా వుండినవట.

కలరా: 14 చావులు

జిల్లాలో కలరాతగ్గలేదు. ఆరోగ్యశాఖ రిపోర్టునుబట్టి 26 శేదితో అంతమైన వారంలో అనుమనమూ్రదంలో 2, బిట్టేపాడులో 1, తిప్పగుంటపాళెంలో 5, కోవూరు పల్లిలో 1, ఇలదంకిలో 1, కలువాయిలో 1, పల్లిపాడు (వెంకటగిరికాలూకా)లో 1, కావలిటవున్‌లో 2 రు కలరావల్ల చనిపోయారు. ఈ అన్నిచోట్ల కలరా తగిలినవారి సంఖ్య 38.

జిల్లా ఆరోగ్యశాఖమాత్రం కలరా నిరోధానికి కురుగ్గా, గట్టిగా కృషిజేస్తున్నది.

"ధరలు పెంచ నివ్వకండి!"

"కాఫీహోటల్ ఓనర్లసంఘం" కస్వీనరుగా శ్రీ తుమ్మల వెంకటరామరెడ్డి(ఈ సంఘం ఒకటున్నట్లు ఇప్పటివరకు ఎవరికీ తెలియదు) పేరుతో–హోటళ్ళవాళ్ళని ధరలు పెంచకుండా చేయండి–అంటూ కలెక్టరుగారికి ఒకనివేదిక సమర్పించబడిందట. ఆర్. డి. ఓ. శ్రీ జగదీశన్ హోటల్ యజమానులను పిలిపించి చర్చించారట కూడా.

గతవారం మేమునూదించినట్లు పెంచిన ఇడ్లీ, కాఫీధరలను మామూలుకు తగ్గించి తమకొదర్యాన్ని చాటుకోవలసిందిగా హోటల్ యజమానులను మరలా మరలా కోరుతున్నాము.

ధాన్యం ధర

మొలగొలుదులు వుట్టి నెల్లూరులో రూ 480 లు వున్నది. కాని, కొన్నిచోట్ల రూ 450 లకుకూడా కొంటున్నట్లు చెప్తున్నారు.

ధాన్యం ప్రభుత్వ నిర్ణీతధరకు దొరకడంలేదు.

—

జనసంఘం సభలు

గురూజీ

గురూజీగారొస్తున్నారంటే ఆర్. ఎస్. ఎస్. వారికి పండుగవాదిరి సందడిగా వుంటుంది. వారి బృందమంతా కాకినిక్కర్లు వేసుకొని సైనికదళంలాగ వుత్సాహంగా కదంత్రొక్కుతారు.

గురూజీగారు గత శనివారం నెల్లూరుకు వచ్చారు. ఆరోజు వుదయం ఆర్. యస్. యస్. యువకులు కన్నులపండుగగా పథసంచలనం గావించారు. సాయంత్రం 6 గంటలకంటే సరిగ్గా 5 గంటలకు వి. ఆర్. హైస్కూలు మైదానంలో సభ జరిగింది. గురూజీగారు వయోవృద్ధులైనా వుత్సాహంవరుగులతీసే యువకులుమాదిరిగ రివ్వున నడిచివచ్చారు వేదిక పైకి. ధ్వజారోహణ, ప్రార్థన, ప్రదర్శనలు, కర్రలు త్రిప్పడం, డ్రిల్లు, పాంఫికగీత్–పిదప అవంతరం గురూజీగారు అంగ్లంలో ముఖ్యవరిగా వుపన్యసించారు. తాతియ భావావేశంతో మాట్లాడారు పొమ్మంగా. అంతే సభ అయిపోయిందన్నారు. సభ యింకా ప్రారంభం కాలేదని వొకరిద్దరు వస్తుంటే వొక మిత్రుడన్నాడుగదా–ఇదేం కాంగ్రెసుమీటింగనుకున్నావా సోదరా, తాపీగా రావడానికి, ఇక్కడంతా 'డిసిప్లిన్'గా జరిగిపోతుంది, పదయింటికి, సభ ఎప్పుడో అయిపోయింది–అన్నారు.

జనసంఘం సభలు

తర్వాతరోజు జనసంఘం సభలు ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటల నుండి, రాత్రి 10 గంటలదాక. జిల్లా కేంద్రాలనుంది వచ్చిన 60, 70 మంది ముఖ్య కార్యకర్తలు, ప్రతినిధుల సమావేశం ప్రత్యేకంగా జరిగింది బొనుబోల్లో.

అయితే వొక విశేషం! గురూజీరాక సందర్భంగా కాకినిక్కర్లలో దర్శనమిచ్చిన ప్రభృతులే బాలమంది యిక్కడకూడా ధోవతులు కట్టుకొని దర్శనమిచ్చారు. దీని భావమేమి తిరుపతేళా అని అంటే ఆ కాంభవ్యం అందరికీ తెల్పించేగదా!

ఈ కార్యకర్తల సమావేశంలో చాలా చాల తీర్మానాలు చేసివేస్తున్నారు. ఆహార సమస్య గురించీ; పారిశ్రామిక విధానం గురించీ; నెల్లూరునుంది నాగార్జునసాగర్ మీదుగా రైలుమార్గం నిర్మాణం చేయాలనే విషయం గురించీ; నెల్లూరు సహకార పెంబుల్ బ్యాంకు పాలకవర్గాన్ని రద్దుచేసి ప్రభుత్వ ప్రత్యేకాధికారిని నియమించాలనే విషయం గురించీ, కృష్ణాపట్నంరేవును అభివృద్ధిచేసేవిషయం గురించీ, చాలా చాలా తీర్మానాలుచేశారు. జిల్లా జనసంఘ నూతనకార్యవర్గంకూడా ఎన్నుక చేసుకొన్నారు.

అనంతరం సాయంత్రం అరుగంటలకు సైనిక్ శ్రీ పొన్నలూరు శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతనజరిగిననభలో నాగా వెంకటశేషయ్య, జావూడి యజ్ఞనారాయణ, గోపాలరావు కాగుడు, కొల్లిమర్ల వెంకటేశ్వర్లు ప్రభృత జనసంఘ నాయకులు వుపన్యసించారు. తర్వాత నెల్లూరు 'లలితకళా నిలయం' వారిచే పృథ్వీరాజ్ నాటకం అడించారు. ఇంతకూ జనసంఘం వారు యింత వుధృతంగా సభలు జరిపించడానికీ త్వరలో వచ్చే మున్సిపల్ ఎన్నికలకూ యేమైనా సంబంధం వున్నదా అని పొమాస్యుని సందేహం. ఏమైనా వై. సి. రంగారెడ్డిగారి ఎన్నికతో జనసంఘం వారు నూతనోత్సాహంతో చైతన్యవంతులౌతున్నట్లున్నారు.

క్రొత్త కార్యవర్గం

పొన్నలూరు శ్రీనివాసులురెడ్డి - అధ్యక్షులు; నాగా వెంకటశేషయ్య, డాక్టర్ వాగభూషణం - వుపాధ్యక్షులు; వై. సి. రంగారెడ్డి (యం. ఎల్. సి.) - కార్యదర్శి; ఎం. ఎల్. నరసింహం, పి. గోపాలరెడ్డి - సంయుక్త కార్యదర్శులు; యం. శ్రీహరిరావు - కోశాధికారిగాను ఎన్నుకోబడినారు. అఖిలభారతీయ జనసంఘం తెలిగేటుగా శ్రీ బి. అదిశేషశర్మగారు ఎన్నికైనారు.

—



శ్రీ ఎం. వీ. ఖుద్దూస్,
ఎం. ఎస్సీ.

నెల్లూరు వి. ఆర్. కాలేజీలో ఇంటర్మీడియట్, బి. ఎస్సీ. చదివి; అలీఘర్ విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీలో మూడవవాడుగా ఎం. ఎస్సీ. పట్టాన్ని పొంది, హైదరాబాదు రీజినల్ లేబొరేటరీలో పనిచేస్తుండిన శ్రీ ఎం. వీ. ఖుద్దూస్ అమెరికాలోని మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీలో వున్నత విద్యనభ్యసించుటకు 17-9-64 శేది రాత్రి బయలుదేరిపోయారు.

శ్రీ ఖుద్దూస్, నెల్లూరు జిల్లా పోస్టాఫీసులో నట్ పోస్టుమాస్టరుగా పనిచేస్తున్న శ్రీ ఎం. ఎ. రహీంగారి కుమారుడు.

ఎండ్రిన్

కొనుగోలు చేయునప్పుడు
ఈ గుర్తును తప్పక గమనించండి

నాగలి  మార్కు

ఈ గుర్తు గుణ శ్రేష్ఠతకు పేరొందినది.

మా "ఎండ్రిన్"ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేటు కాంట్రాక్టు వద్ధతిమీద రాష్ట్రమున కంతయు కొనుగోలు చేయుచున్నదని తెలియ జేయుటకు సంతసిస్తున్నాము.

*

— ఇంకనూ మావద్ద —

గమాక్సిన్, మాలసైడ్ 50% (మలాతియాన్),
డైల్‌డ్రిన్ దొరకును.

— వివరములకు – వ్యాపారములకు —

మా సోల్‌సెల్లింగ్ ఏజంట్లయిన

ఆంధ్ర టోబాకో కంపెనీవారిని
సంప్రతించండి.

The Plant Protection Products Private Ltd.,

Factory: KODAVALUR. Office : NELLORE.

"వాల్‌టాస్ లిమిటెడ్"వారి

★★ "వాషర్ల కపిలి"

ఇది అమెరికాదే సరికొత్త వద్ధతిలో తయారుచేయబడినది.

ఇది బావి 40 అడుగుల లోతునుండి 6 HP ఆయిల్ ఇంజనుకు వచ్చినన్ని నీటిని ధారాళముగా తోడును. ఒక్క యెద్దుతోనే భారములేకుండా పనిచేయగలదు. రిపేర్లు లేకుండా యెక్కువ కాలము మనును. ధర తక్కువ - మిగత విషయములకు డీలరుని సంప్రదించండి - రెడీస్టాకు వున్నది - ఇంకా మావద్ద అధునిక వ్యవసాయ పనిముట్లుగూడ గలవు.

సరస్వతి యేజన్సీస్,

16/10, పుయ్యాలకాలవవీధి – నెల్లూరు

జిల్లానుండి బియ్యం ఎగుమతులను నిషేధించాలె!

నెల్లూరు జిల్లాపరిషత్తు తీర్మానం: స్థాయిసంఘాల ఎన్నిక

30 తేది శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన నెల్లూరు జిల్లాపరిషత్తు సమావేశంలో స్థాయిసంఘాల ఎన్నిక జరిగింది. జిల్లాలో ఆహార పరిస్థితిపై తీర్మానం గావించబడింది.

శాసనసభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య నోటీసుఇచ్చిన తీర్మానాన్ని, చేర్మన్ చంద్రశేఖరరెడ్డిగారే అధికారికంగా ప్రతిపాదించారు. జిల్లానుండి మూడు మాసాల వరకు బియ్యం ఎగుమతిని పూర్తిగా నిషేధించాలని; చౌకదుకాణాలన్నింటిని కొనసాగిస్తూ వాటికి తగిన బియ్యాన్నేగాక జొన్నలు వగైరాలనుకూడా సరఫరా చేయాలని; ఈవిషయంలో ప్రభుత్వంవద్దకు రాయబారం పోవాలనేది-జిల్లాపరిషత్తు తీర్మాన సారాంశం. ఈ తీర్మానంపై శ్రీ జి. సి. కొండయ్య, శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ రావిపాటి మహానందగారలు ప్రసంగించారు. ఎగుమతిని నిషేధించి, ఒక్కో చౌకదుకాణానికి 8 బస్తాలబియ్యం సరఫరా చేయాలని, రేషన్‌కార్డులు ఇవ్వాలని కొండయ్య సూచించారు. ఆహారమంత్రి శ్రీ బలరామరెడ్డి తన స్వంతజిల్లాకు అక్కడ చౌకగా సరఫరాచేసినట్లు, నెల్లూరుజిల్లాకు కూడా సరఫరాచేయాలని శ్రీ మహానంద కోరారు. శ్రీ సంజీవరెడ్డి ఆహారధాన్యాల దోపిళ్ళను ప్రస్తావించి, ప్రజల అసంతృప్తికి సాదృశ్యంగా ఒక స్వానుభవాన్ని వివరించారట.

స్థాయిసంఘాలు

ఆయాస్థాయిసంఘాలకు దిగువసభ్యులు ఎన్నికైనారు.

1 వ స్థాయిసంఘం (వ్యవసాయక-ఉత్పత్తి):- పాదిలేటి వెంకటస్వామిరెడ్డి, వై. రామకృష్ణారెడ్డి, పండ్లూరు వెంకటసుబ్బారెడ్డి, వేమిరెడ్డి అయ్యపరెడ్డి, కాకాణి రమణారెడ్డి, కోవి రామయ్యచౌదరి.

2 వ స్థాయిసంఘం (సహకారము-పరిశ్రమలు):- బి. జి. కె. యాచేంద్ర, లింగారెడ్డి రామకృష్ణారెడ్డి, రావిపాటి మహానంద, వర్మా వెంకయ్యనాయుడు, ఆనం భక్తవత్సలురెడ్డి, కాటూరి నారాయణస్వామి, పోటు లక్ష్మినరసయ్య.

3 వ స్థాయిసంఘం (విద్య): సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, ఆనం సంజీవరెడ్డి, వెండిదండి పిచ్చిరెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మిస్. కె. సాలమ్మా, అలిపిరి తిరిపయ్య, సింగరాజా రామకృష్ణయ్య, పులి వెంకటరెడ్డి.

4 వ స్థాయిసంఘం (మహిళాసంక్షేమం):- దాగంటి రోశయ్యనాయుడు, కాళం వెంకటరమణమ్మ, డి. జయలక్ష్మి, వేమారెడ్డి వెంకురెడ్డి, ఎస్. శారదాంబ, పానుగోటి రమణమ్మ, వెలంపల్లి లక్ష్మీకాంతమ్మ.

5 వ స్థాయిసంఘం (సాంఘిక సంక్షేమం):- యం. మునుస్వామి, వెలంపల్లి పెంచలయ్య, అల్లం కృష్ణయ్య, బి. కామయ్య, నాగారెడ్డిహరిశ్చంద్రారెడ్డి, బొక్కా చెంచయ్య, వేమిరెడ్డి అయ్యపరెడ్డి.

6 వ స్థాయిసంఘం (రహదార్లు):- బి. రామసుబ్బారెడ్డి, గొట్టిపాటి కొండపనాయుడు, కోడూరు శ్రీనివాసులురెడ్డి, మలిరెడ్డి ఆదినారాయణరెడ్డి, ఆనం భక్తవత్సలురెడ్డి, పి. చెంచురామయ్య, ఎం. రామరెడ్డి.

7 వ స్థాయిసంఘము (వన్ను లు-ఆర్థికము):- గుండవరపు పట్టాభిరామస్వామిచౌదరి, దొడ్ల లక్ష్మినరసారెడ్డి, పనుపలేటి సిద్ధయ్యనాయుడు, రామిరెడ్డి దశరథరామిరెడ్డి, బి. జి. కె. యాచేంద్ర, నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, ఈపూరు కుమారస్వామిరెడ్డి.

శాసనసభ్యులలో జి. సి. కొండయ్య, రేబాల దశరథరామిరెడ్డి, దిరిశాల వెంకటరమణారెడ్డి, పొన్నలూరు వీరరాఘవరెడ్డి, స్వర్ణ వేమయ్య, కె. గురుస్వామిరెడ్డి, వై. సి. రంగారెడ్డిగారలు; సమితి అధ్యక్షులలో కావూరు అధ్యక్షుడు శ్రీ మేదరమెట్ల చెంచయ్య స్థాయిసంఘ సభ్యత్వాలను పొందలేదు. వీరు సకాలంలో సమావేశానికి వచ్చి నామినేషన్లు వేయకపోవడమే వీరికి సభ్యత్వాలివ్వకుండుటకు కారణమని తెలుస్తున్నది. సమావేశానికి హాజరై సభ్యత్వం పొందనివారు శ్రీ కొండయ్యగా కనబడుతారు. శ్రీ నెలమోతు చెంచురామానాయుడుగారు అసలు జిల్లాపరిషత్తు సభ్యులేకారు. —మా. వి.

మహానంద

(మొదటి పేజీ తరువాయి)

కంటే, చేర్చుకోబడినాడనడం సముచితంగా వుంటుంది. చేరాలనుకున్నపుడు ప్రవేశం దొరకలేదు; చేరే ఆలోచనను విరమించుకున్నపుడు చేరక తప్పని పరిస్థితులేర్పడినవి. చేరదలచుకున్నపుడు ఎందుకు నిరోధించారో, ఇప్పుడు ప్రయత్నించి ఎందుకు చేర్చుకున్నారో దురూహ్యం. చేర్చుకున్నవారి ఉద్దేశ్యం ఏదైనా; చేరిన మహానంద అభిప్రాయం మాత్రం-కాంగ్రెస్‌వాది కాకుంటే, సమితి పాలన ప్రతిష్ఠించబడ చేయబడుతుందనే భయమే కారణంగా కనబడుతుంది. ఏమైతే నేమి నెల్లూరు జిల్లాలో ప్రతిపక్షం వారికి వచ్చిన ఆ ఒక్కసమితి కాంగ్రెస్ వశమే వహించింది. పంచాయతీ రాజ్యసంస్థలకు సంబంధించినంతవరకు నెల్లూరు జిల్లాలో కాంగ్రెస్ పరిస్థితి ఎదురులేనిది, నిష్కంటకమైనది. స్వతంత్రపార్టీని బలహీన పరచాడనే అపకీర్తి మహానందకు వచ్చినా; కాంగ్రెస్‌కు ఎదురులేని బలాన్ని చేకూర్చాడనే ఖ్యాతి శ్రీ ఆనం సంజీవరెడ్డిగారికి లభిస్తుంది.

శ్రీ దిరి పిచ్చయ్యచౌదరి శ్రీ సంజీవరెడ్డి సహపాఠి. విద్యార్థి కాంగ్రెస్‌లో వుండినవాడు. కె. ఎల్. పి. ని అభిమానించాడు, పోషకుడు ననిపించుకున్నాడు, స్వతంత్రపార్టీని సమర్థించాడు. ఒక్కమాటలో చెప్పాలంటే, ఇంతకాలం రాజకీయ స్వేచ్ఛాజీవిగా వుండినాడు శ్రీ పిచ్చయ్య. పిచ్చయ్య గత జనరల్ ఎన్నికలలోనే కాంగ్రెస్‌వాది కావలసింది. అభ్యర్థిత్వం లభించకపోవడంతో, అప్పుడది జరగలేదు.

ఎవరు ఏ పార్టీలో చేరినా, ఏ పార్టీని అభిమానించినా అది నిలకడగావుండాలె, నిష్కామంగావుండాలె. ఆ చేరిక, ఆ అభిమానం పదవితో నిమిత్తంలేకుండా, నిగూఢమైన కారణాలు లేకుంటావుంటే ఎంతో శోభిస్తుంది. ఈ కల్తీరోజుల్లో అలాంటి నిజాయితీవరకు ఎక్కడలభిస్తుంది?

కాంగ్రెస్‌లో చేరినమిత్రులు మహానంద, పిచ్చయ్యగారలను అభినందిస్తున్నాము. —మా. రా. వ.

బొచ్చె చేతికిస్తారా

(మొదటి పేజీ తరువాయి)

అనుమతిస్తుంటే, రాగల మూడు గడ్డు నెలలలో నెల్లూరుప్రజలు యేమిచేయాలని ప్రభుత్వం వుద్దేశిస్తున్నదో అర్థంకాదు. అలకుకుయాతలోనే ఆహారమంత్రి శ్రీ అల్లూరు బలరామరెడ్డి నెల్లూరీయులకు 'బొచ్చె' చేతికిచ్చేట్లున్నది!

జిల్లానుండి బియ్యం యెగుమతులను నిషేధించవలసిందిగా జిల్లాపరిషత్తు తీర్మానించింది. నెల్లూరు శాసనసభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య జిల్లా సప్లయిఆఫీసరును కలుసుకొని చౌకదుకాణాలలో బియ్యంలేని స్థితిని, బయట కంట్రోలుధరకు దొరకని స్థితిని వివరించి, దుకాణానికి రోజుకు కనీసము 8 బస్తాలైనా సరఫరా చేయించవలసిందిగా కోరారు. అందోళనకరంగా పరిణమిస్తున్న ఆహారపరిస్థితిని ముఖ్యమంత్రి, ఆహారమంత్రుల దృష్టికితెస్తూ, తక్షణం చర్యలుతీసుకోవలసిందిగా కోరుతూ వుత్తరాలువ్రాశారు. నెల్లూరు మిల్లు ఓనర్లు, ధాన్యంవ్యాపారులు జిల్లానుండి ధాన్యం బయటకుపోతే విషమస్థితి కలుగుతుందని హెచ్చరిస్తూ, జిల్లానిర్బంధాన్ని ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నారు. ఎప్పుడూ యెగుమతులను వాంఛించే వ్యాపారులు జిల్లానిర్బంధాన్ని కోరడంలోనే పరిస్థితి యెంత అందోళనకరంగావుండేది తెలుస్తుంది. ఇతరచోట్ల జరుగుతున్న దోపిడీలు నెల్లూరులో జరగకుండుటకై ముందుజాగ్రత్తగా వారు-ఈనిర్బంధాన్ని సూచిస్తున్నారు.

ఏమైనా నెల్లూరుజిల్లానుండి ధాన్యం యెగుమతి పూర్తిగా నిషేధింపబడాలె. ఉన్న చౌకదుకాణాలకు పుష్కలంగా, చౌకగా బియ్యం సరఫరా చేయడమేగాకుండా, గోదుమలు, జొన్నలు వగైరాలు కూడా యివ్వాలె. చౌకదుకాణాల సంఖ్యను పెంచాలె. లేకుంటే అక్టోబరు-నవంబరు - డిసెంబరునెలలు ప్రశాంతంగా గడవవు.

నెల్లూరుజిల్లా శాసనసభ్యులందరు ఒక్కటిగా హైదరాబాదుకుపోయి జిల్లాలోని ఆహార పరిస్థితిని మంత్రులకు ఎందుకు వివరించకూడదు? అంతకంటే వీరు చేసే పని ఏముంది?

శర్మ సన్మానం

(మొదటి పేజీ తరువాయి)

ప్రముఖపత్రికా రచయిత, నెల్లూరీయుడు శాసనుబ్బారావు, కృపానిధిగారలు మద్రాసులో నిర్వహించిన పాత్రను శ్లాఘించారు.

తర్వాత సోమశిలను ప్రస్తావించి మద్రాసు-ఆంధ్ర సమిష్టి ప్రాజెక్టుగా సోమశిల ప్రాజెక్టు నిర్మాణంకావడం రెండు రాష్ట్రాలమధ్యవున్న ప్రేమాభిమానాలకు చిహ్నమనీ; ఈ ప్రాజెక్టుద్వారా నెల్లూరు దక్షిణప్రాంత భూములు సస్యశ్యామలంకావడమేకాకుండా, తడనుండి పైపులద్వారా మద్రాసునగరానికి మంచినీటిసప్లయిచేసే కీలకమైన పాత్రను నిర్వహించగలదనీ; దాదాపు 60 కోట్లు వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టుకు ప్రపంచబ్యాంకునుండి ఋణసహాయంలభించే అవకాశంవున్నదనీ; ఈ ఋణాన్ని మద్రాసునుండి నీటిపన్నుద్వారాను, నెల్లూరు భూములనుండి భూమిశిస్తుద్వారాను త్వరలోనే తీర్చేయవచ్చుననీ; కేంద్ర ఋరిగేషన్‌మంత్రి శ్రీ కె. యల్. రావు, మద్రాసు ఆంధ్రముఖ్యమంత్రులూ, దీనివిషయమై ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నందుకు కృతజ్ఞతలు చెల్లిస్తూ ఈప్రాజెక్టుకు త్వరలోనే తుదిరూపం ఇవ్వబడుతుందనే ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ సోమశిల ద్వారా మద్రాసువారు నెల్లూరుకు మరింత చేరువగా రాగలరని అన్నారు.

ముందుగానే చెప్పినట్లు ఈ రెండు సన్మానాలు మన "నెల్లూరు మునిసిపాల్టీ స్థాయికి తగినట్లుగానే" జరిగాయి. అయితే ఒక చిన్న విషయం - ఈ సన్మానాలైతే స్వీకరించారుగానీ-వీరిలో వొకరుమాత్రం మాటిలేటరితో అన్నారుగదా - "ఏమండీ మీ నెల్లూరు మున్సిపాల్టీ ఇంత అధ్వాన్నంగావుందా? ఈ రోడ్లేమిటి? లైటులు లేమిటి? వీటినంతా యిన్నాళ్లూ యెట్లా భరించగలుగుతున్నారు మీ నెల్లూరు పౌరులు!"—అని అడిగారు. నేనేమని సమాధానం చెప్పేది? గడువు ఐపోయిన మన మునిసిపాలిటీమాత్రం యేమని సమాధానం చెప్తుంది? —మా. వి.

జల ప్రళయం

అతివృష్టి, కృష్ణానది పొంగు వల్ల విజయవాడ, పరిసర ప్రాంతాలు జలమయమైపోయాయి. వేలాది ప్రజలు ఇల్లువాకిళ్ళు పోగొట్టుకొని నిరాశ్రయులైనారు. రైళ్ళు, బస్సుల రాకపోకలు, తంతి-టెలిఫోన్ సౌకర్యాలకు అంతరాయంకలిగింది.

నాగార్జునసాగర్‌వద్ద ఉత్తర - దక్షిణ విజయపురులను కలుపుతూ కృష్ణపై నిర్మింపబడిన బ్రిడ్జి కొంత కొట్టుకపోయింది. 40 లక్షల ఖర్చుతో ఆరేళ్ళక్రితం నిర్మింపబడిన వంతెన యిది.

చెరువుతెగి, ఒకవాగు పొంగి మాచెర్ల గ్రామం నీటిలో మునిగిపోయింది. జననష్టం 100 కు పైగా వుండవచ్చునంటున్నారు.

కాకినాడ రేవులో చేపలు పట్టుటకై పోయిన 450 మంది జాలర్ల జాడ ఇంతవరకు తెలియలేదట. ఒక్కడుమాత్రం ఒడ్డుకు చేరాడట.

రెండు రోజులపాటు రాయచూరు మీదుగా మరలింపబడిన జి. టి., సదరన్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు బుధవారంనుండి మామూలుగా నెల్లూరుమీదుగా పోతున్నవి.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

Small 217 of 1964

నంబా పున్నయ్య —వాది.

1. రాచపూడి వెంకట్రాయుడు 2. ఆ. వెంకటసుబ్బారావు 3. ఆ. ప్రసాదరావు —ప్రతివాదులు.

1-వ ప్రతివాది రాచపూడి వెంకట్రాయుడికి తెలుపడమేమనగా:- నీ వగైరాలపైన వాదిప్రోనోటు కా॥ రూ. 499-99 లు దావాఖర్చులు రాబట్టుకొనుటకు యీ దావా వేసియున్నాడు. యిందువిషయమై నీకేమైన ఆక్షేపణలున్నయెడల 21-10-64 తేది పై కోర్టువారి యెదుట 11 గంటలకు హాజరై తెలుపుకోవలయును. లేనియెడల నిన్ను ఎక్సుపార్టీ చేసి తీర్మానించబడును.

—పి. సుధాకరరావు, వాదివకీలు.

అనంతపురం సబ్‌జడ్జి కోర్టులో

I. P. No. 25 of 64

రావి కృష్ణయ్య - రావి వెంకటసుబ్బయ్య కుమారుడు - సా॥ తాడిపత్రి —అర్జీదారు.

And

(1) పుత్తూరు చిన్న నారాయణ s/o సుబ్బయ్య, తేరన్నపల్లి, తాడిపత్రి తా॥ (2) పెనకలపాటి హనుమంతు s/o చిన్న హనుమంతు, కొట్టాల, గుంతకల్లు మజరా.

పై నెంబరులోని అర్జీదారు 1-వ రెస్పాండెంటు అగు పుత్తూరు చిన్ననారాయణను ఇన్‌సాల్వెంటుగా తీర్మానము చేయవలెననియు అర్జీ దాఖలుచేసినాడు. అందులకు మీకేమైనా ఆక్షేపణలున్నయెడల 24-10-64 తేదిన వుదయం 10 గంటలకు పై కోర్టుయెదుట హాజరుకావలెను. లేనంతట మీ పరోక్షమందు అర్జీ తీర్మానము చేయబడునని యిందుమూలకముగా తెలుపడమైనది.

—కె. యస్. జయరాం, అర్జీదారు వకీలు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 10-00

6 నెలలకు „ 6-00

అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

తిరుగు ప్రకటన

శ్రీ టి. చెంచయ్యగారు 28-8-64 తేది 'జమీన్‌రైతు' పత్రికలో ప్రకటించినది అక్రమము, 'లా'కు వ్యతిరిక్తమైనది. వారు చేసిన ప్రకటనకు, వారిచ్చిన నోటీసునకు బదులు పంపడమైనది. ప్రకటన, నోటీసులలో చెప్పిన విషయములు అసత్యములు. అందుతెలిపిన బజీరు మైకామైను నా స్వాధీనములో ఈనాటికిని యున్నది. శ్రీ టి. చెంచయ్యగారికి గాని, మరెవ్వరికిని గాని అందు ప్రవేశించుటకు ఏలాటి హక్కులేదు.

—కోటంరెడ్డి దశరథరామిరెడ్డి, బజీరుమైను, తురుమెర్ల, రాపూరు తా॥

నెల్లూరు జిల్లా అఫిషియల్ రిసీవరు ఆఫీసులో

కావలి సబ్‌కోర్టు : ఐ. పి. 4/1963

కూరపాటి వెంకటేశ్వర్లు (తండ్రి) శ్రీరాములు - కావలి —యిన్‌సాల్వెంటు.

నెల్లూరుజిల్లా, కావలితాలూకా, కావలి గ్రామములో పై నెంబరు ఇన్‌సాల్వెంటుకు హక్కుగల నెం. 11-1-32 రు గల మిద్దె యిల్లు - కాళీనందము యీ ఆఫీసులో 19-10-1964 తేది పగలు 2 గంటలకు బహిరంగవేలము జరుపబడును. పదరు ఆస్తి షెడ్యూలు - షరత్తులు యీ ఆఫీసులో చూడుకొనవచ్చును.

—వి. విశ్వనాథం, అఫిషియల్ రిసీవరు - నెల్లూరు.

గుడివాడ ప్రి॥డి॥ము॥ కోర్టులో

O. S. 103 of 62 E.P. 175 of 64

శ్రీ సోమేశ్వర స్వామివారి దేవస్థానం, పామర్రు —వాది - (డి. హో.)

భీమవరపు రామిరెడ్డి—ప్రతివాది-(జె.డి.)

ఈ నెంబరు డిక్రీకాకి వగైరాలక్రింద ప్రతివాది తా॥ యీ దిగువ షెడ్యూలు దాఖలా హాయిస్థిరాస్తి పైకోర్టువారియెదుట 23-11-64 తేదిన వేలముజరుగుచున్నది. కావున సదరాస్తి కావలసినవారు పాటపాడుకోనవచ్చునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:- కృష్ణాజిల్లా పామర్రు సబ్ రి॥ వారి యిలాకా పామర్రు గ్రామములో R. S. నెం. 580/3 యు 2-31 ట్లలో యు 0-71 ట్ల వల్లంభూమి హద్దులు:- [తూ-ఉ] బండిదారి పోరంబోకు, [ప] నందిపాటి వెంకమ్మ భూమి [ద] శాళ్ళ కోటమ్మ భూమి.

—సర్కారుపాట రూ. 2100/- లు.

—కమ్మిరి లక్ష్మణరావు, వాది అడ్వకేటు.

In the Court of the Estates Abolition Tribunal Dt. Judge Chittoor.

O. P. No. 80 of 1964

T. Thiruvenkata Chari and others Petitioners-(Inamdars)

Neeli Lakshmi Venkatasubramanyam Chetty

—Respondent -(Co-Inamdar)

The petitioners have filed the above petition for recognising their claim for Rs. 5500/- being their 11/12th share in the Additional Advance Compensation for the Damineedu Estate in the Chandragiri Taluk and the same is posted to 26-10-1964 for notice.

—K. Sundara Chari
Advocate for petitioners.



కండల నొప్పులు
పోగొట్టుకోండి
ఇదిగో
అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. త్వరగా నమ్మకంగా నివారణ కలిగిస్తుంది. అతి కొంచెము వాడవలసి ఉండటంచేత ఒకే సీసా నెలంపాటు వస్తుంది. 70 ఏళ్ళు పేరు గడించిన అమృతాంజన్ బెణుకులకు, తలనొప్పికీ, గుండె జలుబుకు, ఇతర బాధలు, జలుబుకు మరియు నొప్పులకు అమోఘమైనది.

గాలిమార్పు, నిత్యజీవితంలో హెచ్చుతగ్గులు కొన్నింటిని, జలుబును ఇతర బాధలను కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా అట్టపెట్టెలో వస్తుంది. సీసా 'అల్యూ'కాపుతో సీలు చేయబడి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు · బొంబాయి · కలకత్తా · ఢిల్లీ

కుష్ఠు – బొల్లి
సర్వమేహ బాధలకు దివ్యౌషధము.
రెడ్డి అండ్ కో (REGD)
H. O.
గోపాలపురం - తూ. గో. జిల్లా,
బ్రాంచి:
ట్రంకురోడ్డు–నెల్లూరు.
వేలుమొదలియారు వర్క్‌షాపు ప్రక్కన

జమీన్‌రైతు
సంవత్సరం చందా రు. 10–00
6 నెలలకు „ 6–00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

PYE

RADIO HOUSE
రేడియో హౌస్
"పై" రేడియో ఏజంట్లు
(గాంధి విగ్రహము ఎదుట)
ట్రంకురోడ్డు — నెల్లూరు

డ్రై బ్యాటరీ, కరెంటు రేడియోలు, ట్రాన్సిస్టరు రేడియోలు, రేడియోగ్రాములు, పేపు రికార్డర్లు శాస్త్రీయ పద్ధతులలో, యోగ్యత అనుభవముకల ఇంజనీర్లచే, పరీక్ష చేయబడి సకాలములో రిపేరుచేసి యివ్వబడును.

పెర్గూజన్ ట్రాక్టరుకు స్పేరు పార్టులు - యితర ట్రాక్టర్లకు గూడా పార్టులు - పైపులు - ట్యూబులు, యింకా A D V ఎక్విప్‌మెంట్లు — అన్నిటికీ
మహాలక్ష్మి ఏజన్సీస్
ట్రంకురోడ్డు—నెల్లూరు.
టెలిఫోన్: 390.

విజయవాడ సబ్ కోర్టులో

A-2. S. C. No. 204 of 1964.

కొగంటి సీతమహాలక్ష్మమ్మ —వాది.
యేలూరి కృష్ణయ్య - S/o సర్వయ్య - సాకిన్ - చిలుకూరు —ప్రతివాది.

ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తము 19–10–64 తేదికి వాయిదా అయివున్నది. ఆ రోజు పగలు 11 గంటకు పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెల్పుకునేది.

—గొట్టిపాటి మురళీమోహన్,
—కొల్లి గోపాలకృష్ణయ్య, అడ్వొకేట్లు

రాజమండ్రి డి॥ ము॥ కోర్టులో

E. P. No. 784 of 1963.

Sc. 296 of 62. సబ్‌కోర్టు–రాజమండ్రి కంభర్ల వీరాస్వామి Sons firm by its partners కంభర్ల రామారావు –వాది.
సూదిన అరవరాజు —ప్రతివాది.

సదరు నెంబరు డిక్రీబాకీకిగాను ప్రతివాది తాలూకు నిడిగట్లగ్రామం తా॥ జిరాయితిమెర్క R. S. నెం. 52/2 కు పూరా యు 18–78 ట్లలో [వ] యు 6–20 ట్లలో [తూ] యు 3–10 ట్లుకు:- [తూ] సూదిన వెంకటరత్నం వగైరాల భూమి [ద] 2-వ ప్రతిభూమి [ప] ఈ నెంబరులో మద్దిపోటు నారాయణమూర్తి వగైరాలభూమి [ఉ]-ఈ వాటాలకు పంతే 2-వ ప్రతి. డిటో డిటో నె. 51/2 కు యు 20–46 ట్లలో వాయువ్య మూల యు 0–34 ట్లలో తూర్పువైపు 0–17 సెంట్లుకు:-[తూ]సూదిన సుబ్బయ్యమ్మభూమి [ద] సూదిన జగ్గారావుగారి భూమి [వ] మద్దిపోటు నారాయణమూర్తిగారి భూమి [ఉ] 1-వప్రతి భూమి. సదరు మొత్తము యు 3–27 ట్లు భూమిన్ని, ఇస్తిహారు పరకు లుకు లోబర్చి తన ఖా బాకీకి లోబడి పై కోర్టులో 24–11–64 తేది పగలు 11 గంటలగాయతు వేలము వేయబడును. ఇస్తిహారు వాదిఅడ్వొకేటుగారిఆఫీసులో చూడవచ్చును.
—బి. వి. రఘునాథరావు. - అడ్వొకేటు.

పసిరికలు –
– కామెర్లు
భయపడవనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకుల పేట—నెల్లూరు

చిత్ర జగత్

మా మద్రాసు సినీ విలేఖరి 'శారద'

★ హీరోయిన్ మార్పుతో హీరోకూడా మానుకున్న సక్కుబాయి
★ 1965 లో సావిత్రి విదేశ పర్యటన
★ రెండునెలలో నాగయ్యగారి రామదాసు
★ తమిళచిత్రంలో తెలుగు సంగీతం

'సక్కుబాయి' గడబిడ

బి. ఎ. సుబ్బారావు జాతకం మారి నట్టుంది. ఆయన 'మైరావణ' చిత్రాన్ని ప్రారంభించేముందు, రంగారావుతో గొడవజరిగింది. రంగారావు 'మైరావణ' చిత్రాన్ని రంగుల్లో తీస్తానని ప్రకటనకూడా చేశారు. ఎలాగో అలాగు 'మైరావణ' నిర్మించి వదిలారు సుబ్బారావు.

తర్వాత 'సక్కుబాయి' చిత్రాన్ని నిర్మించటానికి సన్నాహాలుచేశారు. సక్కుబాయిగా అంజలీదేవిని తీసుకోటానికి మాటలుకూడా జరిగాయి. ఆమె అంగీకరించింది. హీరోగా నాగేశ్వరరావును తీసుకోవాలనుకున్నారాయన. ఆయన అంగీకరించారుకూడా. బి. ఎ సుబ్బారావు గారిని డిస్ట్రిబ్యూటర్లు నవయుగవారి సిస్టర్ కన్సర్న్ అయిన శ్రీ ఫిలింస్‌వారు.

ఇన్ని జరుపుకొన్న తర్వాత – హీరోయిన్‌గా సావిత్రి ఉంటే బాగుంటుందనే సూచనవచ్చింది. బి. ఎ. సుబ్బారావు కాదనలేక సావిత్రినే నియమించారు. అక్టోబరు 3వ తేదీనుంచి హైదరాబాద్‌లో షూటింగ్ కార్యక్రమంకూడా ఏర్పాటు చేయబడింది.

ఈవారంలో అక్కినేని నాగేశ్వరరావు మద్రాసువచ్చారు. తనను కాదని, సావిత్రిని ఏర్పాటుచేయటానికి కారణం నాగేశ్వరరావేమోనని అంజలీదేవి భావించింది. ఈ విషయమై నాగేశ్వరరావు, అంజలీదేవి సంప్రదించుకున్నారుకూడా. ఈ విషయాలేవీ తనకుతెలియవని నాగేశ్వరరావు వాదన. ఒకరికిమాటయిచ్చి, మరొకరిని బుక్ చేయటం తనకు యిష్టంలేదని ఈ గందరగోళంలో తను అనవసరంగా యిరుక్కోటం యిష్టంలేదనే ఉద్దేశ్యంతో యిప్పుడు ఆ చిత్రంలో నాగేశ్వరరావే నటించడం మానేశాడు!

తర్వాత బి. ఎ. సుబ్బారావు ప్రోగ్రాం ఏమిటి వచ్చేవారం తెలియచేస్తాను.

విదేశాలకు సావిత్రి

1965 వ సంవత్సరం మార్చి నెల తర్వాత సావిత్రి విదేశపర్యటనకు బయలుదేరాలని ప్రోగ్రాం వేసుకుంటోంది. ఈ లోగానే ఆమె నటించే చిత్రాలను పూర్తి చేసుకోవాలని చూస్తోంది. పర్యటన ప్రోగ్రాం విశేషాలను త్వరలోనే తెలియ చేస్తాను.

'రామదాసు' ప్రారంభం

వి. ఎన్. ఫిలింస్ 'భక్త రామదాసు' చిత్రం షూటింగ్ జోరుగా సాగుతోంది. దమిరియావారు తీసుకున్నతర్వాత నాగయ్యగారి ఆశయం సిద్ధిస్తోంది. మరొక రెండునెలల్లో చిత్రం విడుదలకావచ్చు.

శ్రీధర్ 'కలైకోవిల్'లో ఇద్దరు తెలుగు సంగీత కళాకారులు

సంగీతదర్శకుడు విశ్వనాథం భాగ్యలక్ష్మీపిక్చర్స్ పేరున నిర్మించిన 'కలైకోవిల్' చిత్రానికి శ్రీధర్ దర్శకుడు. సంగీతదర్శకుడు నిర్మాతకావట్టి ఈచిత్రంలో సంగీతానికి ప్రాముఖ్యం ఇవ్వబడింది. ప్రముఖ వీణావిద్వాంసుడు చిట్టిబాబు ఈచిత్రంలో వీణవాయించగా, ప్రముఖ సంగీతవిద్వాంసుడు బాలమురళీకృష్ణ పాటలుపాడారు. తమిళచిత్రంలో తెలుగువారు ప్రముఖ పాత్రవహించటం ముదావహం.

పి. ఎ. సి. చిత్రం

ప్రసాద్ ఆర్టుపిక్చర్సువారు యద్దనపూడి సులోచనారాణి కథను తీసుకున్నారు. ముళ్లపూడి మూర్తిగారు డైలాగులు రాస్తున్నారు. ప్రత్యగాత్మ స్క్రీన్‌ప్లే–డైరక్షన్. నాగేశ్వరరావు, సావిత్రి, కృష్ణకుమారి తదితరులు నటిస్తారు. అక్టోబరు ఆఖరు వారంలో హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభించబడుతుంది.

—

ప్రశ్నోత్తరావళి

యన్. సి. మోహన్‌రెడ్డి కోట
ప్ర: చి. నాగయ్యగారి 'రామదాసు' కారాగృహమునుండి విడుదలయ్యేదెప్పుడు?
జ: నానీషా దర్శనమైంది. బహుశా ఒకటి రెండునెలల్లో విడుదలకావచ్చు.

ఎ. బాబురెడ్డి పెదపుత్తేడు
ప్ర: శంకరరెడ్డి 'రహస్యం' చిత్రంలో నటీనటులెవరండీ?
జ: శంకరరెడ్డి వ్యవహారాన్నంతా రహస్యంగానే వుంచుతున్నారు. నాగేశ్వరరావు, సావిత్రి హీరో హీరోయిన్లనీ, అద్దూరి సుబ్బారావు దర్శకుడని ఇప్పటి వార్త.

పి. కృష్ణయ్య కోవూరు
ప్ర: నాగేశ్వరరావు 'డాక్టరు చక్రవర్తి'తో స్వంతచిత్రాలను తీయటం విరమించుకున్నారట. నిజమేనా?
జ: అదంతా వట్టిపుకారు. అన్నపూర్ణావారు ఒకకథను తయారుచేశారు. రెండో దానికోసం గాలిస్తున్నారు.

సి. రాజేశ్వరరావు కావలి
ప్ర: ప్రఖ్యాత నటీనటులను బుక్‌చేసి ఒక చిత్రం నిర్మించాలనివుంది. అందుకు యెవరిని కలుసుకోవాలి?
జ: ప్రఖ్యాతి చెందినవారందరిని కలుసుకోండి.

పి. కొండయ్యవలి కనిగిరి
ప్ర: నాగేశ్వరరావు మద్రాసు చిత్రాలలో నటించనన్నతర్వాత ఎస్. వి. రంగారావు హైదరాబాదుచిత్రాలలో నటించనన్నారని 'జమీన్‌రైతు' ప్రకటించింది. ఇప్పుడు నాగేశ్వరరావు మద్రాసుచిత్రాలలో నటిస్తానని చెప్పినతర్వాత రంగారావు యేమంటున్నారు?
జ: నాగేశ్వరరావు మద్రాసులో నటిస్తాడు కాని తెలుగుచిత్రాల్లోమాత్రం కాదుని, తమిళ చిత్రాల్లోనేనని తాత్పర్యం.

వి. కుమార్ వెంకటగిరి
ప్ర: నాగేశ్వరరావు అమెరికానుంచి మ్యాన్‌రీలు తీసుకువచ్చారని విన్నాను. నిజమేనా? ఆయన సంవత్సరానికి నాల్గయిదుచిత్రాలలో నటిస్తారనీ, చిత్రానికి లక్షరూపాయలు తీసుకుంటారనికూడా విన్నాము. అదినిజమేనా?
జ: ఆయన మ్యాన్‌రీలుయేదీ తీసుకురాలేదు, మీరువిన్నది నిజంకాదు. సంవత్సరానికి నాలుగైదుచిత్రాల్లో నటించేది నిజమేకాని, చిత్రానికి లక్షరూపాయలు తీసుకోవటంమాత్రం నిజంకాదు.

ప్రశ్నలను
ఈ క్రింది చిరునామాకే పంపాలి.
"శారద"
69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,
మద్రాసు–33.

ఆర్. కృష్ణ నిడిగుంటపాళెం
ప్ర: 'శేనమనసులు'లో నటించే సుకన్యను గురించి మీ అభిప్రాయం?
జ: ఆమెనుగురించి నాకే అభిప్రాయమూ లేదు. ఏఅభిప్రాయాన్నీ వెలువరించడం ఆ దర్శకునికి యిష్టమూలేదు.

వి. మహాదేవ్ కాళహస్తి
ప్ర: ఎంత స్వార్థంవున్నా కూడా నాప్పి ఒక లక్షరూపాయలు ఎస్. టి. యిచ్చేదం గొప్పేనంటాను. మీరేమంటారు?
జ: కాదంటానా?

ఓ. రఘురామయ్య నెల్లూరు
ప్ర: మూాత్రక్కలకు చిరిచ్చే సమాధానాల వల్ల రామారావు మీ అభిమాననటుడని వ్యక్తమవుతున్నది. ఒప్పుకుంటారా?
జ: ఒప్పుకోను.

టి. ఆర్. చంద్రయ్య జలదంకి
ప్ర: నాగేశ్వరరావు, రామారావులు పురితంగా యేచిత్రంలోనైనా నటించారా?
జ: నాగేశ్వరరావు 'గెస్ట్' ఆర్టిస్టుగా 'రేచుక్క'లో నటించాడు, అంతే. రామారావు నటించలేదు.

—

పంచాంగం

ఆశ్వయుజమాసము
అక్టోబరు 6 తేది మొదలు నవంబరు 4 తేదివరకు ఆశ్వయుజమాసము.

మహాలయపక్ష నివృత్తి
అక్టోబరు 5 తేదిన మహాలయపక్షములు పోవును.

దేవీ శరన్నవరాత్రములు
అక్టోబరు 6 తేది మొదలు 15 తేది వరకు నవరాత్రములు. అక్టోబరు 12 తేది సరస్వతీపూజ, 13 తేది దుర్గాష్టమి, 14 తేది మహర్నవమి, 15 తేది విజయదశమి.

నిర్దుష్ట ముహూర్తము
అక్టోబరు 16 తేది సర్వకార్యములకు మంచి ముహూర్తము.

అక్టోబరు తిథులు

3 శని	త్రయోదశి	రా. 10-08 గం.వ
4 ఆది	చతుర్దశి	రా. 9-17 గం.వ
5 సోమ	అమావాస్య	రా. 8-06 గం.వ
6 మంగళ	ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి	రా. 9-05 గం.వ
7 బుధ	విదియ	రా. 9-41 గం.వ
8 గురు	తదియ	రా. 10-44 గం.వ
9 శుక్ర	చవితి	రా. 12-08 గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

పల్లెలు

(3 వ పేజీ తరువాయి)

మల్లాం హైస్కూలు

హైస్కూలు సారస్వత సంఘానికి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. స్వామిదాస్ గత 14 తేదీ ప్రారంభోత్సవం జరిపారు. పాఠశాలలోని ప్రతిష్టాన్ పిల్లలు తయారు చేసుకొన్న వ్రాత పత్రికను ఆవిష్కరించారు. 'నిజాయితీ పోస్టాఫీసు'ను తెరిచారు. డాక్టరు వి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన జరిగిన సభలో హెడ్మాస్టరు శ్రీ ఆర్.వి.వి. కృష్ణమూర్తి స్కూలు కార్యకలాపాలను నివేదించారు. శ్రీ స్వామిదాస్ ఉపన్యసిస్తూ స్థానికులకు ఒక వ్రాత పత్రిక ప్రవేశ పెట్టడం ఒక నూతనపద్ధతి అని, దీనివల్ల ఎక్కువమంది విద్యార్థుల్లో రచనాశక్తి పెంపొందుతుందని, అందరికీ రచనావకాశం లభిస్తుందని, శుశ్రూష ప్రశంసనీయమని అన్నారు. నిజాయితీ పోస్టాఫీసును ప్రస్తావించి "లేవటి పాలకులు మీరే. మీరు నిజాయితీ పరులుగా తయారైతే, పాలన నిజాయితీగా కొనసాగుతుంది" అంటూ గాంధీజీబోధన శెన్నిటినో వుదహరించారు.

15 తేదీ స్కూలుపార్లమెంటు సమావేశంలో ప్రత్యేక అహ్వానితుడుగా శ్రీ స్వామిదాస్ పాల్గొన్నారు. పార్లమెంటు కార్యకలాపాలను అంతదక్కగా నిర్వహించినందుకు పిల్లలను అభినందించారు. నాటిసాయంకాలం ఉపాధ్యాయుల సమావేశంలో బోధనా పద్ధతులగూర్చి ప్రసంగించారు. శ్రీ మారా పీరాస్వామి వందనసమర్పణం చేసారు.

, , ,

మొత్తానికి శ్రీ స్వామిదాస్ చాల 'డైనమిక్'గా పనిచేస్తున్నారు. అంతేకాదు నూతనపద్ధతులు, నూతనపోకడలు ప్రవేశపెడుతున్నారు. విద్యాస్థాయి పెంపొందుటకు ప్రవేశ పెట్టిన విద్యావత్సోత్సవం సత్ఫలితాలనిచ్చి తీరుతుంది. ఎస్. ఎస్. ఎల్. సి. ఫలితాలవిషయంలో కూడా వీరుయిటువంటి శ్రద్ధనే కనుపరచారు. అవశ్యానికి తగిన ఫలితమేవుండినది. ప్రతి హైస్కూలులో నిజాయితీ పోస్టాఫీసును నెలకొల్పి విద్యార్థులనునీతివంతులుగాతయారు చేస్తున్నారు. అందువల్లనే పునరుక్తి అనిపించినా, సందర్భం వచ్చినప్పుడల్లా శ్రీ స్వామిదాసును అభినందించకుండా వుండలేకపోతున్నాము.

నాపూరు సాహిత్యసమితి

అభ్యుదయ సాహిత్యసమితి సర్వసభ్య సమావేశం గత 15 తేది శ్రీ సి. అబ్రహాం అధ్యక్షతన జరిగింది. ప్రజలలో పఠనాసక్తి, సాహిత్యాభిరుచి పెంపొందాలంటే ప్రతి గ్రామంలో యిలాంటి సంఘాలు నెలకొనాలని, వీటిని లోకల్ లైబ్రరీ అథారిటీ ప్రోత్సహించాలని కలగట్ల రమణయ్య, కానం మస్తానయ్యగారలు తమ వుపన్యాసాలలో కోరారు.

నూత్నవత్సరానికి సాహిత్యసమితికి శ్రీ తలపనేని సుబ్బయ్యనాయుడు అధ్యక్షుడుగా; శ్రీ కొమ్మూరు సుబ్బరాయులు శెట్టి ఉపాధ్యక్షుడుగ; శ్రీ కోడూరు మాలకొండారెడ్డి కార్యదర్శిగ; డాక్టరు దేవళ్ల శంకరయ్య, లక్కు రమణారెడ్డి, చింతలపల్లె నాగభూషణం, మూలె పిచ్చిరెడ్డి సభ్యులుగా ఎన్నుకోబడినారు.

1964-65 సంవత్సరంలో 15 పత్రికలకు సరిపడు విరాళాలిచ్చిన సభ్యులు, తదితరదాతలకు శ్రీ తలపనేని సుబ్బయ్యనాయుడు ధన్యవాదములు చెప్పారు. ఆ సాయంకాలం సాహిత్యసమితి కీడాసుకూమును పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పొద్దుటూరి [illegible] ప్రారంభించారు. తేనీటివిందు జరిగింది. —వెల్మిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి

సైదాపురం టెలిఫోన్ ఎక్స్ఛేంజి

సైదాపురంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజి చార్జీలు విచిత్రంగా వున్నవి. సైదాపురానికి 17 మైళ్ల దూరానవున్న రాపూరుకు ట్రంకాల్ కు ఎలాంటి చార్జీలేదు; 7 మైళ్లలో వున్న కలిచేడు, 10 మైళ్లలో వున్న తలుపూరులకు మాత్రం చార్జీలు చెల్లించాలె! ఈ విపరీతం ఎందువల్లనో తెలియదు.

మైకా ప్రాంతానికంతా ఒకే ఎక్స్ఛేంజి పెట్టి, అన్నీ స్థానికమైన కాల్సుగా పరిగణిస్తే ఎంత సౌకర్యంగా వుంటుంది!

సన్మాన పరంపర

యువనాయకద్వయ సన్మానపరంపర వార్తలు నిత్యం అశేషంగా దూకుతూనే వున్నాయి. పరిషత్తు, సమితుల వాహనాలు—సైకిలుకలిగి; అన్నిటికీ మించి ఓపిక, వుత్సాహమువున్న ఈ యువబృందం నిద్రాహారాలైనామానుకుని, సులభంగా జిల్లా నాలుగుమూలలు గంటలలో కలయతిరిగి సన్మానాలందుకోగలుగుతారు కాని; ఆ వార్తలన్నీ ప్రకటించడం మాత్రం—కాగితముకరువుతో సతమతమవుతున్న నేను—మాకుసులభమైన కార్యంగా తోచడంలేదు. అందువల్ల అవార్త సంక్షిప్తంగానివిపిస్తాము—పాఠకులు క్షమించాలె.

, , ,

శ్రీ వేమిరెడ్డి అయ్యపరెడ్డిగారి కావలి సమితి జిల్లాపరిషత్తు క్రొత్తఅధ్యక్ష, ఉపాధ్యక్షులను గత 21 తేది ఘనంగా సన్మానించింది. అయ్యపరెడ్డిగారికి జిల్లాపరిషత్తు సెలక్షన్ కమిటీ సభ్యత్వం బహూకరించబోతున్నామని శ్రీ ఆనం సంజీవరెడ్డి ప్రకటించారు.

ఆ సాయంకాలం శ్రీ కాసుభెల రామస్వామిరావుగారి మట్టిపర్సస్ స్కూలు నాయకులను గౌరవించింది. సంజీవరెడ్డి—చంద్రశేఖరరెడ్డి—కొండపనాయుడు—అయ్యపరెడ్డిగారలకు పంచరత్నాలు సమర్పించబడినవి. శ్రీ ఆనం సంజీవరెడ్డిగారి ప్రసంగంలోని ముఖ్యవిషయాలను ఈ సంచికలోనే వేరొకచోట యిస్తున్నాము. చంద్రశేఖరరెడ్డి ప్రభృతుల వుపన్యాసాలనంతరం, శ్రీ రామస్వామిరావు వందనసమర్పణంచేస్తూ, శ్రీ చంద్రశేఖరరెడ్డిగారి హయాంలో వుపాధ్యాయులు యెక్కువ సుఖాన్ని పొందుతున్నారని చెప్పారు.

సభానంతరం అల్పాహారవిందు జరిగింది.

, , ,

22 తేది పాదిలి హైస్కూలు వుపాధ్యాయులు నాయకద్వయాన్ని సన్మానించారు. తెలుగుపండితుడు శ్రీ జగర్లపూడి కృష్ణమూర్తి తాను రచించిన ప్రశంసాపద్యాలను శ్రావ్యంగా చదువగా; శ్రీ వి. చెంచురెడ్డి వుపాధ్యాయులకోర్కెలను విన్నవించారు. హెడ్మాస్టరు శ్రీ పి. గురుమూర్తి హైస్కూలు అవసరాలను నివేదించారు. సమితిఅధ్యక్షుడు శ్రీ ఎం. రామరెడ్డి వుపన్యసించారు.

, , ,

16 తేది సంజీవరెడ్డి—చంద్రశేఖరరెడ్డిగారలను పొదలకూరుసమితి గొప్పగా సన్మానించింది. ఆత్మకూరుసమితి అధ్యక్షుడు శ్రీ వంగూరు వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతవహించినసభలో, పొదలకూరు సమితిఅధ్యక్షుడు శ్రీ కాకాణి రమణారెడ్డి సన్మానపత్రాన్ని చదివి సమర్పించారు. సమితిలోని అన్నిగ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్గించుటకు యేర్పాటుజరుగుతున్నవని ఆనం సంజీవరెడ్డిగారు వెల్లడించారు. రమణారెడ్డి నాయకులకు విందు చేశారు.

వెంకటాచలం బి. డి. ఓ.

బి. డి. ఓ. గా ప్రజానురంజకతను పొందిన శ్రీ శంకరయ్య బుచ్చిరెడ్డిపాలెం బదిలీఅయిన సందర్భంలో వీడ్కోలు విందులు, సన్మానాలు అనేకచోట్లగా జరిగాయి. గత 16, 17 తేదులలో సమితి వుద్యోగబృందం వలావుపార్టీలు, తేనీటి విందులుజరిపి చారిపట్ల తమ అభిమానాన్ని వ్యక్తంచేసుకున్నది. 18 తేది మనుబోలు ప్రాథమికోపాధ్యాయుల సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి అధ్యక్షతన శ్రీ శంకరయ్యను సన్మానించింది. ఉపాధ్యాయులు పి. కొండయ్య, పి. లక్ష్మీనారాయణ, పి. చలపతిరావు, బి. రంగయ్య, పి. వెంకటశేషయ్య; పంటపాలెం అధ్యక్షుడు సి. వి. శేషారెడ్డి, స్కూల్ డిప్యూటీఇన్స్పెక్టరు ప్రభృతులు ప్రసంగించారు. సెంటరు కార్యదర్శి సత్యనారాయణగారి వందనసమర్పణంతో, అల్పాహారవిందుతో సన్మానసభ పరిసమాప్తమైంది. —ఒ. వి.

మేనకూరు హైస్కూలు

విద్యార్థిసంఘనాయకుడుగ వి. రామసుబ్బయ్య, ఉపనాయకుడుగ బి. నరసింహారెడ్డి; సారస్వతసంఘ అధ్యక్షురాలుగ కుమారి ఎం. పద్మావతిదేవి; క్రీడారంగనాయకుడుగ కె. కృష్ణమరాజు యెన్నుకోబడినారు.

వెన్నూరు శిబిరం

కొండపి సమితిలో నెలకొల్పబడిన గ్రామీణ సామాజిక కర్మాగారానికి; అచ్చటే యేర్పాటుచేయబడిన గ్రామ సహాయక శిక్షణశిబిరానికి శానససభ్యుడు శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారు గత 16 తేది ప్రారంభోత్సవాలు జరిపారు. సమితిఅధ్యక్షుడు శ్రీ గుండపనేని పట్టాభిరామస్వామిచౌదరి అధ్యక్షతవహించారు. కర్మాగారంలో శిక్షణపొందినట్లు కావని, తాము తమతమ గ్రామాలలో ఇతరులకు శిక్షణనివ్వాలని శ్రీ చెంచురామానాయుడు వుద్బోధించారు. బి. డి. ఓ. శ్రీ ఎస్. కేశవాచారి, పరిశ్రమల విస్తరణాధికారి శ్రీ వార్నె సత్యనారాయణ, ఎస్. ఇ. ఓ. శ్రీ ఎం. రామమూర్తి ప్రభృతులు కూడా వుపన్యసించారు. పంచాయతీఅధ్యక్షుడు శ్రీ కామినేని బాలరామయ్య వందనసమర్పణంతో కార్యక్రమం పరిపూర్ణమైంది. గ్రామసహాయకుల శిబిరంమాత్రం మరుసటిరోజు జరిగింది. —ఒ. వి.

సూళ్లూరుపేట కటకట

చౌకడిపోలో కార్డుకు ఒక కిలో బియ్యం మాత్రం యిస్తున్నారు. అదేమని అడిగితే అధికార్ల వుత్తరువులంటున్నారు. బయట బియ్యంలేవు. వున్నా బీకట్లో శేరు 94 మొదలు 97 పైసలకి పేద మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. కలెక్టరుగారు ఐరస్థితిపరిస్థితులను గమనించి, తగిన నివారణచర్యలు తీసుకుంటారని ఆశిస్తాను. —యోగంటి రామలింగం

చెన్నూరు సైన్సుక్లబ్బు

హైస్కూల్లో నెలకొల్పబడిన "జగదీశ్ చంద్రబోస్ సైన్సుక్లబ్బు"ను నెల్లూరు ట్రెయినింగు కాలేజి అధ్యాపకులు శ్రీ ఎస్. జనవరాజు గత 23 తేది ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో హెడ్మాస్టరు శ్రీ ఎల్. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సభజరిగింది. సైన్సుటీచరు శ్రీ డి. సత్యనారాయణ స్వాగతవచనాలు పలికారు. కొన్ని కళాశాలలలోను, పెద్దపెద్ద హైస్కూళ్లలోను లేని సైన్సుక్లబ్బును, వసతులులేని చెన్నూరులో పెట్టుకున్నందుకు హైస్కూలు అధ్యాపక బృందాన్ని శ్రీ జనవరాజు అభినందించారు. శ్రీ పోతూరు ప్రభాకరరావు కృతజ్ఞతాభివందనములతో సభముగిసింది.

ఈ సందర్భంలో ఒక చిన్న మ్యూజియంకూడా ఏర్పాటు చేయబడింది.

—— —ఒ. వి.

జమ్మివారి లివర్‌క్యూర్

పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



మా డాక్టరు ప్రతినెలా వచ్చేదరు

ప్రదేశం:	తేది:	సమయం; పగలు:	అడ్రసు:
నెల్లూరు	6	9 నుండి 12 వరకు 3 నుండి 5 వరకు	అజంతా హోటల్, ట్రంకురోడ్డు.
తెనాలి	12	9 నుండి 12 వరకు	కన్యకాపరమేశ్వరి సత్రము.
చీరాల	13	9 నుండి 12 వరకు	రాజమహల్ లాడ్జి, రైల్వేస్టేషనువద్ద
గుంటూరు	14	9 నుండి 12 వరకు	మెడికల్ స్టోర్సు - కొత్తపేట.
విజయవాడ	15	9 నుండి 12 వరకు 3 నుండి 5 వరకు	మాడరన్ కేఫ్ - లాడ్జింగు సెక్షన్ - గాంధీనగర్.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు

'మహేంద్రనివాస్' (లేబర్ వెల్‌ఫేర్ సెంటరువద్ద) - వివేకనగర్ - ముషీరాబాద్‌పోష్టు - చిక్కడపల్లి - హైదరాబాద్-20. (ఆం. ప్ర.)

TENDER NOTICE

(Assistant Engineer, C. P. W. D. Madras-10.
No. Genl./1/1149 Dated 21-9-64)

Name of the work: Construction of Mortuary at the Base Hospital, Kalichedu (Rapur taluk, Nellore dist.)

Estimated Cost: Rs. 4,549/-

Last date to receive tenders by the Assistant Engineer, C. P. W. D., Madras-10 } 11-10-64 upto 3-00 p. m.

Earnest money for the work: Rs. 114/-

N. B.- Further details and tender forms can be had from the Assistant Engineer, C. P. W. D., Madras-10.

P. MALLIKARJUNAM,
For Chairman, Mica Mines Labour Welfare Fund,
(Andhra Pradesh) NELLORE

గ్రామ్సు : భారత్. * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

:: రెడ్డీస్ కాఫీపొడి

:: భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

—— విక్రేతలు ——

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెని

ట్రంకురోడ్డు—కావలి

అశోకా రాయల్ టాల్కు పౌడర్ డీలక్సు



నూతనోత్సాహానికి, మరులు గొలుపు పరిమళానికి, వేలాది సినీతారలు, సౌందర్యవతులు ఈ అపూర్వమైన రాయల్‌టాల్కు పౌడరుడీలక్సును ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందించుకొనుచున్నారు.

విజయా కెమికల్సు, 35, క్లెమెన్సురోడ్డు - వరదరాజపురం - మద్రాసు-7.

స్టాకిస్టు:, రామా ఏజన్సీస్ - నెల్లూరు.

కూనిరాగాలు

(3వ పేజీ కొరవ)

శ్రీ కె. సి. కొండయ్య తలనెరసినవాడు కాకపోయినా, బాబావిధ రాజకీయాలూ చవిచూసి, కాకలుతీరిన విషయజ్ఞుడు. రచయితగాకూడా అయనమనకు బాగాపరిచయస్తుడే. నేటిమన కాంగ్రెస్ రాజకీయ నాయకుల్లో కాగడాపెట్టి వెతికినాకనపడని అధ్యయనశీలత్వం శ్రీ కొండయ్యగారిలో కొట్టొచ్చినట్టు కనపడుతుంది. న్యాయంగా రాజకీయరంగాల్లో పాల్గొనడంవల్ల యేర్పడిన అలసిసేశమూ, ఈఅధ్యయనశీలమూ అయన్ను రచయితగా చేశాయి.

అయితే యింత బా కొండయ్యగారు యీ పుస్తకాన్ని యిట్టా వ్రాయగలిగారు? భారతదేశంపై చైనా దండయాత్ర చేసిం తర్వాత అఖిలభారతకాంగ్రెసు దేశరక్షణకు తోడ్పడను వొక యాక్షనుకమిటీని నియమించింది. అందులో శ్రీ కొండయ్య సభ్యులుగావుండి చాలా ముఖ్యమైన ప్రాంతాలు సందర్శించి, ప్రముఖులతో సంభాషించి, చాలా పుస్తకాలు పరిశీలించి విషయసేకరణ జరిపే అవకాశం లభించింది. ఈ కమిటీ సభ్యుడుగా అయన సంపాదించిన యిదో ధితమైన అనుభవాన్ని పురస్కరించుకొనే యీ గ్రంధాన్ని వ్రాశారు. తొలుత యీ పుస్తక భాగాలు ఆంధ్ర పత్రిక లో సీరియల్‌గా వెలువడ్డాయి. వాటిని యీ పుస్తక రూపంలో నెల్లూరు, నవయుగం పబ్లికేషన్స్‌వారు (నెల్లూరు) ప్రచురించారు.

పూర్వం సామ్రాజ్యవాద దేశాల వలన విద్రోహం మనందాగా యిరిగించే. ఇప్పుడు కమ్యూనిష్టుదేశాల కొత్త వలస విద్రోహం ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ అదునారుణ వలసవిద్రోహం వికృతరూపాల సిద్ధాంతీకరణలను గురించి సుప్రసిద్ధ మార్క్సిస్టు రచయిత "దావిస్టాఫీ"గారి గ్రంధాల్లో చదవవచ్చు. ఇప్పుడు యీ సామ్రాజ్యనిస్తరణ కాంక్షతో చైనెక్కివున్న ఎర్రచైనా దూపులు హిమాలయ ప్రాంతాలపై ప్రవరించి అక్కడి మంకుగుట్టల్ని కరిగిస్తున్నాయి. వారిచేతుల్లో మొదటిసారిగా ఓటి అయిపోయింది, "ప్రపంచవు సైకప్ప" అనబడే టిబెట్టు. తమ దేశంపైకి త్రోసికొనివస్తున్న చైనా సైనికులను ప్రతిఘటించిన టిబెట్ ప్రజాపుద్యమాలగురించి కొండయ్యగారు యీ గ్రంధంలో వివరంగా వ్రాశారు.

వేలాది టిబెటన్లను బలిగొంది, అక్కడి వందలాది మతసంస్థలను ధ్వంసం చేసి, శ్మశానంగాచేసి, పంచలామా ను తమ పాదికగా చేసుకొని, తమ అరుణ పతాకను ప్రతిష్టాపనచేసుకున్నారు. ఈ కర్మకాండనంతా మనదేశం వొక విషాద ప్రేక్షకునిలా మాత్రమే చూస్తూ గమనించింది. చైనా వారిని ప్రతిఘటించకపోగా, వారికి లొంగిపోకపోగా దలైలామా టిబెట్ నుండి అదృశ్యమై మనదేశానికి పారిపోయి రావడాన్ని యింతో dramatic గా శ్రీ కొండయ్య గ్రంథీకరించారు. జనరల్ శివా అధ్వర్యంలో అక్కడనడచిన పిరోధితమైన ప్రజాపుద్యమాల్ని గురించిన అనేక వివరాలను యింతో అనక్తిజనకంగావ్రాశారు. టిబెట్టును సంబంధించిన చారిత్రక, భౌగోళిక అంశాలను పాండురదడంలో 'తిక మక'గావున్నా దాదాపుగా రెడ్డిగానేవ్రాశారు.

భాషావిషయాల్లోనేగాకుండా, విషయ వివరణలోను, విభాగాల కూర్పులోను మరింత శ్రద్ధతీసుకొనివుంటే యీగ్రంథం మరెంతగానో రాణించేది. అయితే అలాంటి పోపిక, శిక్షణ రాజకీయాల్లో నతమతమయ్యే నాయకులకు సాధారణంగా వుండదుగనుక దానిని మనం అర్థంచేసుకోవడం అత్యావశ్యకంగానే వుంటుంది.

ఈగ్రంథానికి శ్రీ దలైలామా దిన్నపరిచయంలాంటిదికూడావ్రాసివున్నారు. అయన నంతకం టిబెటన్ లిపిలోనే ముద్రించడం కాగున్నది. ముద్రణ, మిగతావ్యవహారాలు యింతబాగున్నా వట్టుమని 110 పేజీలైనా లేని యీ పుస్తకానికి రు. 2-50 ధర పెట్టడం వుచితంగాలేదనిమాత్రం అభిప్రాయ పడుతున్నాను.

ప్రస్తుతం కొండయ్యగారు "హిమాలయాల్లో రక్తప్రవంతి" అని మరో పుస్తకం వ్రాస్తున్నారట. అదికూడా అవశ్యం వకసియంగా వుంటుందని ఆశిస్తూ, ఆ పుస్తకం ఖరీదు కొంచెం హుమాలుపాకకుదిడి అంచేటట్లు వుండగలరని ఆశిస్తున్నాను.

* * *

అమళ్య నెల్లూరు జిల్లా పరిషత్ వారు దాదాపు 15 వేలు దాక ఖర్చుపెట్టి నెల్లూరు జిల్లా సర్వస్వం అనే పుస్తకాన్ని వెలువరించారని, మంత్రి చెన్నారెడ్డిగారొచ్చి ఆవిష్కరించి పోయారని పేపర్లలో చదివినాను; అరువెల్లు దాటిపోయినా అదింకా వెలుగు చూడలేదని, జిల్లాపరిషత్తు స్కూళ్లు చాల మటుకు ముప్పయిరూపాయలు వంతున డబ్బువంపినా వాటికి యీ పుస్తకంచాపీలు యింకా నప్లయిచేయబడలేదని; యేవో కొన్ని తకరారుపద్ధి అదింకా మార్కెట్లోకి రాలేదని యింతమందికి తెల్సు? ఈ తతంగంవల్ల జి.వ. వారి సర్వస్వాలంపేనే విలువ లేకుండా పోయింది. అయితే యిందుకు విన్నంగా జి. వ. స్కూళ్ల హెడ్మాస్టర్ల సంఘంవారు వొకరిన్ని జి.వ. విద్యాపర్వప్వంలాగ దిన్న "సావసిర్"ను వెయ్యిరూపాయల ఖర్చుతో ముద్రించి వెలువరించారు. అనం నంజీవరెడ్డిగారు దాన్ని మొన్న శనివారం ఆవిష్కరించారు. నందికలస్సి అప్పుడే విడుదలచేసి పంచిపెట్టారు.

ఈ 'సావసిర్' చూడడానికి బాగావే వుందిగాని, పదవడానికొల్లావుందనిమాత్రం దయవుంది అడగకండి. దీంట్లో వట్టి నమాచారం—అంటే మన జి. వ. అధ్వర్యంలో యిన్ని స్కూళ్లువున్నాయి, యింత మంది విద్యార్థులున్నారు, వగైరావగైరా "స్కెలిటన్" లోగట్టాను మాత్రం సేకరించి గ్రంథీకరించారు. అంతవరకు బాగానే వుందికాని, ఆ "సావసిర్"లో అంతకు మించి సారవంతమైన సమాచారం లేక పోవడం ఆశ్చర్యంగానేవుంది.

జి. వ. అధ్వర్యంలో దాదాపు 125 స్కూళ్లుదాకవున్నాయి; 1500 మంది వుపాధ్యాయులున్నారు, 25,000 మంది విద్యార్థులున్నారు; పిల్లకంతాకల్సి యిన్నో సమస్యలున్నాయి. వీటినిమగ్గమైన ప్రపత్తావ యిందులోలేకపోవడం వొకవిధంగా లోవంగానేవుంది జి.వ.స్కూళ్లకుసంబంధించి పిరిచ్చివ భోగట్టాకుతోడుగా—అస్కూళ్లకు యిన్నిభవనాలున్నాయి; యిన్నిటికిపూరి పాకలున్నాయి; ఎన్నిభవనాలుకూలిపోయే స్థితిలోవున్నాయి—అనేదివరాలుకూడావుంటే ఎంతో బాగుండేది; ఇంకాయిన్ని స్కూళ్లకు నరిపోయేబీదర్లున్నారు, యిన్ని స్కూళ్లకు లేరు; ఎంతమంది ట్రయినింగ్‌కాని బీదర్లున్నారు; ఎన్ని స్కూళ్లలో తెలుగుబీదరుశేకపోతే పి ఇంగ్లీషుబీదర్సో, శేక పి శెక్కుల బీదర్లతో తెలుగు బోధించమని వేధించే స్కూళ్ళెన్ని; యింతమంది బీదర్లను ఎన్ని సార్లు, యిన్నిచోట్లకు ట్రాన్స్‌ఫరుచేసారు; దీనివల్ల జి. పి. ఆ కింద యింత మొత్తం ఖర్చయివుంటుంది...అనే అనేకానేక విషయాలన్నీ యిచ్చివుంటే వొక వమగ్రమైన "Index"గా "దిక్సూచి"గా యీ సావసిర్ యింతో బాగుండేది. కేవలం విద్యే గాకుండా; విద్యాబోధన వరికరాలెట్టున్నయి, పైస్కూలు లేబొరేటరీలు, పైస్కూలు ఫిజిక్సులు, విద్యార్థి సారస్వత సంఘాలు, విద్యార్థి సహకారసంఘాలు, పాఠ్యపుస్తకాల వ్యవహారాలు యిట్టున్నాయనే దర్పసియాంశాన్నికూడా చేర్చి ఒక వివలమైన, విశాలమైన విషయసేకరణాద్యమంగా కానసాగించివుంటే యింతో బాగుండేది.

ఈ అవమగ్రతలన్నీ వచ్చే మడునంచికలో లేకుండా నర్వనమగ్ర సుందరంగా వుండగలదని ఆశించవచ్చా? ఏమైనా మొత్తంమీద, వున్నంతవరకు యీ హెడ్మాస్టర్ల సావసిర్ బాగానేవుందని చెప్పాలి. ఆఖరుగా వొక చిన్నమాట—ఈ హెడ్మాస్టర్ల సంఘంయొక్క "సావసిర్‌కమిటీ"లో జిల్లా వరిషదధ్యక్షుని "క్యాంపుర్డర్క్"ను కూడా వుండడంలో ప్యారన్యం యేమిటో నాకుమాత్రం బోధపడడంలేదు. బోధ పడినవాళ్లు చెప్పితేమాత్రం వింటాను.

వారం.....వారం

(2వ పేజీకొరవ)

వార్డర్లు అనగా జైలుపోలీసులు కొట్టివుండరని అరోపిస్తున్నారు!

ప్రభుత్వ నమాచార పౌరసంబంధాల శాఖ గావించిన ఆ ప్రకటనతో సర్కార్ వారిడ్యూటీ అంతమైనదా?

ఎవరు, ఎక్కడ, ఎందుకు ఆ విధంగా ఒకవ్యక్తిని దారుణంగా చెల్లుకొట్టివార నేదిగావు ప్రశ్నలు. ఆ నవ్యక్తి నైదా పోలీస్ స్టేషన్‌లోగాని, నబ్‌జైలులోగాని మట్టవలసిన అవనరమేమి?

ఈవిధంగా కాడనంచేసే విధానం అమలుజరిగేటప్పుడు పోలీసులు, మేజిస్ట్రేట్లు, కోర్టులుచేసే?

రామలింగయ్యపై జరిగిన బౌర్జన్యాన్ని విచారించి, దుండగులను శిక్షించి, అయనకు క్షమాపణ చెప్పుకోవలసిన అవనరం వున్నది.

అవ్యాజమనం ఒక నాగరక నమాజంలో వున్నామని చెప్పుకొని తలయెత్తి తిరగగలము.

ముఖ్యమంత్రి సుడిలంలో, వావిలాల వారి జిల్లాలో ఈ దురంతం జరిగింది. వావిలాలవారు తమబాధ్యతను నిర్వర్తించారు. ముఖ్యమంత్రి ముఖ్యంగా ఈ విషయాన్ని పట్టించుకొని అంధ్ర వ్యాపారి కంలో కలిగిన కలవరాన్ని తొలగించగలరని ఆశించెదము.

లోకవృత్తం

(2వ పేజీ కొరవ)

ఒకరికి విజయం, ఇంకొకరికి అపజయం అనంతం. అందరికీ విజయమే కలిగే ధర్మమార్గాన్ని అనునరించాం. Victory for all అవగా నర్వోదయ మే ఒక విధంగా. నర్వోదయ జీవనవిధానం నర్వత్రా అవలంబనం కాకున్నా, నర్వోదయ ధృక్పథంతో నడక సాగిపోవచెనని కాంక్షర్యం.

అహింసాపరమోధర్మః—బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి—నర్వే అవాన్నువినో భవంతు— ఇవి అఖిలరాజ్యాలకు ప్రామాణిక వాక్యాలు.

ఒక విధంగా కారణజన్ముడవదగిన కీ. శే. నెహ్రూ అ జేశం, చూపిన మార్గం, అదర్శంకూడా ఇదిగదక, మన ప్రతినిధి వర్గానికి శిరోధార్యము. కెయిరో దర్బలలో ఈమార్గం ప్రకాశించేటట్లు మన వారు కృషిచేతురుగాక!

స్థాయిసంఘాలు

(3వ పేజీ కొరవ)

నూళ్లూరుపేట నమితి

1వ స్థాయిసంఘం: కె. నారాయణరెడ్డి (గ్రద్దగుంట), డి. వాసుదేవశెట్టి (బూదూరు), ఎం. రామవయ్య (ఇలువూరు), డి. వెంకటసుబ్బారెడ్డి (మైలాంగం), కామిరెడ్డి వీరారెడ్డి (పామలపిట్ట), ఎం. షణ్ముగం (ఇరకం).

2వ సంఘం: పి. ఎం. మనవాళరెడ్డి (రామావురం), డి. వెంకటసుబ్బయ్యశెట్టి (వేలాపేట), ఎ. సుందరరామరెడ్డి (ఆబాక), ఎం. రాఘవరెడ్డి (చెన్నుగారి పాళెం), రామావురం అంగవరెడ్డి (కారూరు), సి. శ్రీరాములు (వుగ్గుమూడి).

3వ స్థాయిసంఘం: కె. సుందరరామరెడ్డి (మాంబట్టు), ఎం. ముద్దుకృష్ణమొదలి (ఇరకం), పి. రామకృష్ణారెడ్డి (తడ), ఎల్. వీరాస్వామిరెడ్డి (పిల్లలు), పొక్కిరెడ్డి కాంతమ్మ (నూళూరు), వేనాటి సుబ్బయ్య (నూళూరు).

4వ సంఘం: గుత్తి లక్ష్మమ్మ (అండగుండాల), వేనాటి ధనమ్మ (చందవమూడి), పొక్కిరెడ్డికాంతమ్మ(నూళూరు), కావులూరు వట్టమ్మ (తడ), చింపా వెంకయ్య (అక్కరపాక), నల్లేటి పోలయ్య (ఖదిరి).

5వ సంఘం: వి. ఎం. గోవిందు (తడ), పొన్నెం చిన్నయ్య, వేనాటి సుబ్బయ్య (నూళూరు), మన్నూరు పోలయ్య (కాదలూరు), ఎం. రాధయ్య (నాదెళ్లవారి కండ్రిగ), వి. మీరాలు (వాటంవేటు).

6వ సంఘం: కె. కోదండరామరెడ్డి (అండగుండాల), ఐ. వీరభద్రరామానాయుడు (తవయిలి), ఆర్. మాణిక్యరెడ్డి (కారూరు), వి. నత్యనారాయణరెడ్డి (వెల్లటూరు), షేక్ మస్తాన్ (నూళూరుపేట), అయితా సుందరరావు (నూళూరుపేట).

తరుణం మించేరావద్దు! గొప్ప ప్రయిజులు!! త్వరపడుడు!!!

ప్రభుత్వ అనుమతి పొందిన

"ధర్మనిధి సంస్థల" లాటరీలు

కె. సి. చారిటీస్‌ఫండ్ లాటరీ "ద్రా" తేది 25—10—64

చందా టిక్కెట్టు రూ. 1/- లు :: 14 టిక్కెట్లు రూ. 10/- లు.
రూ. 1,15,000/- లు మొ॥ కనిసము రూ. 20/- ల వరకు వ్యయిజులు.
ప్రీ పెయిడ్ టిక్కెట్లు పొందుటకు ఆఖరుతేది 16—10—64.

"బారాబతి రాఫిల్" లాటరీ "ద్రా" తేది 1—11—64

చందా టిక్కెట్టు రూ. 1/- లు :: 18 టిక్కెట్లు రూ. 12/- లు.
1013 గ్యారంటీ వ్యయిజుల మొత్తం రూ. 4,47,535/- లు.
రూ. 1,10,000/- లు మొ॥ కనిసము రూ. 55/- ల వరకు గ్యారంటీ వర్ధిత వ్యయిజుల అవకాశములు గలవు.
ప్రీ పెయిడ్ టిక్కెట్లు పొందుటకు ఆఖరుతేది 21—10—64

పొదుగూరువారు పేరు, అడ్రసుల వివరములతో యీ క్రింది అడ్రసుకు మణియార్డరులు పంపుడు - వెంటనే టిక్కెట్లు పొందగలరు.

అధికృత డిస్ట్రిబ్యూటర్సు:-

యస్. వి. ఆచారి - "శ్రీనివాస్ ట్రస్ట్"

ట్రంకురోడ్డు — నెల్లూరు.

మన్సూన్ రాఫిల్; డి. వి. చారిటీస్‌ఫండ్; కలకత్తా రేంజర్స్‌క్లబ్; తదితర వ్యయత్వ అనుమతి పొందిన "ధర్మనిధి" సంస్థల లాటరీ టిక్కెట్లు గూడా మా ద్వారా పొందగలరు.

మా ఆఫీసు టౌన్‌హాలు దక్షిణగేటువిదుట గుర్తింపుడు

మద్రాసులో

నెల్లూరువారి

మాంసాహార భోజన వసతిగృహం

హోటల్ నవయుగ

(మైలాపూర్, న్యూవుడ్‌లాండ్సుకు ఎదురుగానే)

బోర్డింగు—లాడ్జింగు రెండునదుపాయాలూ వున్నయి
మహాప్రశాంతమైన వాతావరణం.

మద్రాసులోవున్నా
అచ్చం నెల్లూరు రుచులు—నెల్లూరు మర్యాదలు.

ఒకసారిరాండి—వుండండి—భోజనంచేయండి
మళ్ళి మళ్ళి యిందుకోసమే మద్రాసు రావాలని
మీరే కోరుకొంటారు.

— మీ వాడు —

ప్రొప్రయిటరు : కేతిరెడ్డి వెంకురెడ్డి.

— అడ్రసు —

నం. 1, విష్ణుపిళ్ళైస్ట్రీట్ — మైలాపూరు,
మద్రాసు-4.

Edited, printed and published by N. SreeRamamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A.P)